

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

పోర్టుల సంపద్వాపై జగన్ కర్టెన్ ఆరోపణలు

వ్యవసాయాన్ని సంపదంగా మారుస్తాం: మంత్రి కొల్లు

## రాష్ట్రాభివృద్ధే అజెండాగా ఎంపీలు పోటీపడాలి



- కేంద్రం నుంచి రావాల్సినవాటిపై దృష్టిపెట్టాలి
- పెండింగ్ ప్రాజెక్టులకు ఆమోదం కీలకం
- నిధుల సాధనలో ఎంపీలదే ప్రధానపాత్ర
- అఖండ విజయం అందించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి
- టీడీపీ సమావేశంలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

2

## 2029 విజయానికి ఇప్పటి నుండే అడుగులు

- పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం ముఖ్యం
- మంత్రులు, ఎంపీలు వారంలో ఒక రోజు పార్టీ ఆఫీసుకు వెళ్లాలి
- ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి
- టీడీపీ సమావేశంలో సీఎం చంద్రబాబు

2

## లా అండ్ ఆర్డర్‌లో రాజీ లేదు



- తప్పు చేస్తే తప్పించుకోలేరు
- ఓటమి కోసం జగన్ ఫేక్ రాజకీయం
- జగన్ కుట్రలను సాగనివ్వం
- పోలీసులు కఠినంగా ఉండాలి
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటామంటే ఎక్కడైనా ఒప్పుకోం
- టీడీపీపీ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

- మిగతా 2 లో



పొలిటికల్ ఎన్‌కౌంటర్

మరో గల్ఫ్ బాధితుడికి మంత్రి లోకేష్

## భరోసా



5



## విద్యుత్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

- అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష

9

జగన్... మీ వెకిలిచేష్టలకు

### సమాధానం చెప్పు?



### జేసీ హెచ్చరికలో వివరాలుపై నిర్లక్ష్యం ఉపేక్షించేది లేదు

- మంత్రి సవిత

మిగతా 6 లో

## ఉత్తరాంధ్రకు భారీవర్షం ముప్పు

- నేడు తీరం దాటనున్న వాయుగుండం
- రాష్ట్రాన్ని ముంచెత్తిన వానలు
- పొంగుతున్న వాగులు, వంకలు, గుండ్లు
- పొంగుతున్న వాగులు, కొట్టుకు గండ్లు
- కొట్టుకు పోయిన రోడ్లు

3

## మీరే న్యాయం చేయాలి...



7

- సీఎం చంద్రబాబుకు వైసీపీ బాధితుల మొర
- తన భూమి వివాదాన్ని పరిష్కరించాలని మహిళ ఆవేదన
- సంతకాల ఫోర్జరీ... ఫలితంగా... కుటుంబం
- విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ

## నంగనాచిని నమ్మేదెవరు?



- శాంతిభద్రతలపై ప్రశ్నించే హక్కు జగన్‌కెక్కడిది?
- ఏపీని నాశనం చేయడమే వైఎస్సార్సీపీ లక్ష్యమా?
- ద్రోహులను ఉపేక్షించేది లేదంటున్న ప్రజలు

- మిగతా 4 లో

# రాష్ట్రాభివృద్ధే అజెండాగా ఎంపీలు పోటీపడాలి

- కేంద్రం నుంచి రావాల్సినవాటిపై దృష్టిపెట్టాలి
- పెండింగ్ ప్రాజెక్టులకు ఆమోదం కీలకం
- నిధుల సాధనలో ఎంపీలదే ప్రధానపాత్ర
- అఖండ విజయం అందించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి
- టీడీపీపీ సమావేశంలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీ పడి పనిచేయాలని టీడీపీ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈనెల 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన శనివారం ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆ పార్టీ ఎంపీలు, మంత్రులు హాజరయ్యారు. పార్లమెంట్ లో ఎలా వ్యవహరించాలి.. రాష్ట్రానికి ఏం కోరాలి.. రాష్ట్రం కోసం ఏం మాట్లాడాలి.. వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీలకు వివిధ అంశాలపై చంద్రబాబు పలు సూచనలు చేశారు.

ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారు. తిరుగులేని మెజారిటీలతో గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి. అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించాలి. ఇప్పటికే 5 హామీలపై నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఎంపీలకు ప్రత్యేకంగా శాఖలు అప్పగించాం. ప్రతి మూడు నెలలకు ఒక సారి పనితీరుపై సమీక్షిస్తా. ఎన్ని నిధులు తెచ్చారు... కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులు, అనుమతుల విషయంలో మీ పనితీరును సమీక్షిస్తాం. అమరావతి, పోలవరం, జల్ జీవన్ మిషన్ వంటి ప్రాజెక్టుల కోసం కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి. విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు జరిగేలా చూడాలి. విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10లో ఉన్న ఆస్తుల పంపకాన్ని పూర్తి చేయాలి. ఇప్పటికే దీనిపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు మొదలు పెట్టాం. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్టులు అన్నీ 2014 నుంచి 2019 వరకు వేగంగా పూర్తి అయ్యాయి. కానీ జగన్ అన్నింటినీ రివర్స్ చేశాడు. నాడు మంజూరు చేసిన పెట్రోలియం యూనివర్సిటీని విశాఖలో ఏర్పాటు చేయాలి. అవసరం అయిన నిధులు తెచ్చి కార్య కలాపాలు ప్రారంభించాలి. కడప ఉక్కు పైనా కేంద్రంతో చర్చలు జరపాల్సి ఉంది. విశాఖ స్టీల్ విషయంలో తప్పుడు ప్రచారాలకు చెక్ పెట్టాలి. ప్లాంట్‌ను సమర్థవంతంగా నడిపేందుకు చర్యలుతీసుకునేలా కేంద్రంతో మాట్లాడాలి.

రాష్ట్ర ప్రభుత్వం తరపున మైన్స్‌ను కేటాయించే అంశాన్ని పరిశీలించాలి. రాజధాని అమరావతితోపాటు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు తేవాలి. ప్రకాశం జిల్లాకు కూడా వెనుకబడిన జిల్లా కింద నిధులు తేవాలి. వెనుకబడిన జిల్లాలకు మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీని కేంద్రం నుంచి సాధించాలి. ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక రాయితీలు కూడా సాధించాలి. విశాఖలో రైల్వే జోన్‌కు అవసరం అయిన భూములు కేటాయించే ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి. నడికుడి-కాళహస్తి రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలి. భూసేకరణ సమస్యను పరిష్కరించాలి. కోటిపల్లి-నర్సాపురం రైల్వే ప్రాజెక్టుకు భూ సేకరణ జరగలేదు. దీన్ని కేంద్రంతో మాట్లాడి ముందుకు తీసుకువెళ్లాలి. నేషనల్ హైవేస్ పైనా ఎంపీలు ఫోకస్ పెట్టాలి. అమరావతి - అనంతపురం హైవే, రాజధాని ఔటర్ రింగ్ రోడ్డ్ ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి. ట్రైబల్ యూనివర్సిటీ కొత్త వలసలోనే ఏర్పాటవుతుంది. ఎప్పుడో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. హైవేలు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక పార్కులను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలి. ప్రతి నిముషం, ప్రతి రోజూ ముఖ్యమే అనే విధంగా ఎంపీలు పని చేయాలి. ఆ స్థాయిలో ఎంపీలు ఎంత ఎక్కువ చొరవ చూపితే రాష్ట్రానికి అంత త్వరగా మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## 2029 విజయానికి ఇప్పటి నుండే అడుగులు

- పార్టీకి, ప్రభుత్వానికి మధ్య అనుసంధానం ముఖ్యం
- మంత్రులు, ఎంపీలు వారంలో ఒక రోజు పార్టీ ఆఫీసుకు వెళ్లాలి
- ప్రజలకు, కార్యకర్తలకు అండగా నిలవాలి
- టీడీపీపీ సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల తరువాత 2029లో కూడా పార్టీ గెలవడానికి మనం ఇప్పటి నుంచే అడుగులు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన శనివారం ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అవసరం అయిన మంచి పనులు చేసుకుంటూ పోవాలి..ప్రజలకు మంచిచేసే విషయంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకూడదని సూచించారు. పార్టీ, ప్రభుత్వం మధ్య అనుసంధానం ఉండాలి.వారంలో ప్రతి మంత్రి, ఎంపీ ఒక రోజు పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు తీసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. జిల్లాలకు వెళ్లినప్పుడు కూడా మంత్రులు తప్పకుండా అక్కడి పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ఎన్డీఏ నేతలతో సమావేశమవ్వాలి. కార్యకర్తలకు అండగా నిలవాలి...వారికి తగు సాయంచేయాలి. నేను అందుకే 1995పాలన అని మళ్లీ చెపుతున్నాను. రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995లో అమలు చేశాం.మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి. పబ్లిక్‌పాలసీలతో దేశగమనం మార్చవచ్చు. ప్రజల తలరాతలు మార్చవచ్చు అని నాడు చేసి చూపించాం. అమెరికాలో అమెరికన్స్ 65,900డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే...భారతీయులు 1.19లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ. విభజన కష్టాలు అధిగమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20 నుంచి 30 ఏళ్లు వెనక్కు తీసుకు వెళ్లాడు. రాష్ట్రం లో నేడు ప్రభుత్వ అత్య వసర ఖర్చులకూ నిధులు లేవు... అప్పుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్లు పెట్టాడు. ఉద్యోగుల పిఎఫ్ వంటి సొమ్మునూ ఇతర విభాగాలకు తరలించాడు.వాళ్లు దాచుకున్న సొమ్మును లాగేశారు. రాష్ట్రంలో 1.75లక్షల ఎకరాల భూమిని కొట్టేశారు. 5ఏళ్లలో రూ.40వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యం పాలసీని మార్చి డిస్టలరీలు అన్నీహస్తగతం చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం, జగన్ చేసిన పనులు చూస్తుంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులే కొంచెం నయమనిపించేలా ఉన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదు

- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి న్యాయం జరుగుతుంది
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆశాభావం



అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. టీడీపీపీ సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ రైల్వేజోన్‌కు భూమి విషయంలో ఉన్న సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ సరిగా లేదనే విష యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి న్యాయం జరిగేలా కేటాయింపులు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించాలంటే కేంద్ర ప్రభుత్వ సాయం అవసరమన్నారు. కేంద్ర నిధులు రాబట్టేందుకు ఎంపీ లకు కొన్ని కొన్ని శాఖలు ప్రత్యేకంగా కేటాయించారని గుర్తుచేశారు. వివిధ పథకాల కింద వచ్చే కేంద్ర నిధులను ఏపీకి రప్పించే ప్రయత్నం చేస్తామని వివరించారు. గత ఐదేళ్లల్లో కేంద్ర నిధుల్లోనూ అవకతవకలు జరిగాయని కేంద్ర మంత్రులే స్వయంగా సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారని చెప్పారు. కేంద్ర పథకాలకు రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్లు ఇస్తామని ప్రకటించారు. ఏపీలో వెనుకబడిన జిల్లాలు ఉన్న క్రమంలో రాష్ట్రం ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ విషయంలో వెసులుబాటు కల్పించమని కేంద్రాన్ని కోరతామని, కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నామన్నారు. శనివారం తెల్లవారు జామున 3 గంటల నుంచి మైక్రో సాఫ్ట్ ఎర్రర్ సమస్య తొలగిపోయిందని తెలిపారు. విమాన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా మాన్యువల్ పద్ధతిలో బోర్డింగ్ పాస్‌లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విమానాలన్నీ ప్రస్తుతం షెడ్యూల్ ప్రకారమే నడుస్తున్నాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

- జగన్‌రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు
- ఆయన ఆరోపణలన్నీ అవాస్తవం
- టీడీపీపీ నేత లావు స్పష్టీకరణ

## హింసను ఉపేక్షించేది లేదని సీఎం చెప్పారు

అమరావతి:రాష్ట్రంలో ఎట్టిపరిస్థితుల్లోనూ హింసను ఉపేక్షించేది లేదని ఎంపీలకు, రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారని టీడీపీపీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు వెల్లడించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన శనివారం టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశం ముగిసిన అనంతరం శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు. హింసను ఉపేక్షించబోమనే సందేశాన్ని ఎమ్మెల్యేలకు కూడా చెప్పాలని చంద్రబాబు సూచించారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై స్వయంగా తానే దృష్టి పెడతానని, శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని చంద్రబాబు చెప్పారని శ్రీకృష్ణదేవరాయలు వివరించారు.

35 హత్యలంటూ జగన్‌రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అన్ని హత్యలంటున్నారు కదా.. వాళ్ల పేర్లు, అడ్రస్‌లు ఇవ్వాలని సవాల్ విసిరారు. ఇది శాంతిభద్రతలకు సంబంధించిన విషయం. పార్టీలు, కులాలు, మతాలు చూసే వ్యవహారం కాదిది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో మేమంతా న్యాయం వైపు నిలబడి ఉన్నాం. న్యాయం చేయడానికే ఉన్నాం. వినుకొండలో జరిగిన ఘటనను పూర్తిగా పక్కదోవ పట్టిస్తున్నారు. అది ఇవాళ్టి వివాదం కాదు. గత రెండేళ్లుగా ఆ గొడవ నడుస్తోంది. ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవకు రాజకీయ రంగు పులుముతున్నారు. హత్య చేసిన యువకుడు రాజకీయాల్లో పెద్దగా క్రియాశీలకంగా లేడు.ఇప్పుడు ఆరోపణలు చేస్తున్న జగన్... రెండేళ్ల క్రితమే వివాదం తలెత్తినప్పుడు ఎందుకు న్యాయం వైపు నిలబడలేదు? నాడు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఈ వివాదంలో ఒక గ్రూపుకు కొమ్ము కాసి, మరో గ్రూపుపై తప్పుడు కేసులు పెట్టించి, కొట్టించి, ఇబ్బందులకు గురి చేసి,జైలుకు పంపించాడు.పర్యవసానంగానే వినుకొండ ఘటన జరిగింది.వినుకొండలో జరిగిన ఘటనలో



వాస్తవాలు అందరికీ తెలుసు. టీడీపీపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని కృష్ణదేవ రాయలు స్పష్టం చేశారు.

# లా అండ్ ఆర్డర్‌లో రాజీ లేదు

- తప్పు చేస్తే తప్పించుకోలేరు
- ఉనికి కోసం జగన్ ఫేక్ రాజకీయం
- జగన్ కుట్రలను సాగనివ్వం
- పోలీసులూ కఠినంగా ఉండాలి
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటానంటే ఎవరైనా ఒప్పుకోం
- టీడీపీపీ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



అమరావతి(చైతన్యరథం):ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా తిరస్కరించిన తరువాత కూడా జగన్ ప్రవర్తనలో మార్పు రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన శనివారం ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ ఉనికి చాటుకోవడానికి జగన్ హింసా రాజకీయాలు అంటూ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. జనం గట్టిగా బుద్ధి చెప్పినప్పటికీ జగన్ ఇప్పటికీ ఫేక్ పాలిటిక్స్‌నే నమ్ముకున్నాడు. జగన్ ది ఫేక్ రాజకీయం... వ్యక్తిగత దాడులకు రాజకీయ రంగు పులుముతున్నాడు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడేది లేదు... పోలీసులు కూడా కఠినంగా ఉండాలి. జగన్ బెదిరింపులకు భయపడేది లేదు.. కుట్రలను సాగనిచ్చేది లేదు. తప్పుడు ప్రచారంతో మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడు. వినుకొండ హత్య అత్యంత కిరాతకం. నిందితులను వదిలేది లేదు. వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు కూడా జగన్ రాజకీయ రంగు వేస్తున్నాడు. హతుడు, నిందితుడి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయని స్వయంగా ఆ పార్టీ నేతలే అంగీకరించారు. పోలీసుల విచారణలో కూడా ఇదే విషయం స్పష్టమయింది... అయినా వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోంది. గత 5 ఏళ్లుగా వ్యవస్థలు అన్నీ ధ్వంసం అయ్యాయి. అదుపులేని గంజాయి, మద్యం, డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో క్రైం రేటు పెరిగింది. దీన్ని త్వరలో పూర్తిగా కంట్రోల్ చేస్తాం. టీడీపీ అంటేనే బెస్ట్ లా అండ్ అర్డర్ అని అంతా భావిస్తారు. ఈ బ్రాండ్‌ను దెబ్బతీయడానికి ఎవరు ప్రయత్నించినా సహించేది లేదు. రాష్ట్రంలో ఏ రకమైన హింసను అనుమతించేది లేదు. లా అండ్ ఆర్డర్ విషయంలో చాలా కఠినంగా ఉంటాం. నేరస్థులు రాజకీయ ముసు గులో తప్పులు చేసి తప్పించుకోవాలని చూస్తే కుదరదు. ఇకపై నేరస్థులు ఆటలు ఏమాత్రం సాగనివ్వం. నాకు లా అండ్ ఆర్డర్ కంటే ఏదీ ముఖ్యంకాదు. పోలీసులు కూడా కూడా నేరం జరిగిన వెంటనే చర్యలకు దిగాలి. తప్పు చేస్తే శిక్ష తప్పదు అనే భయం నేరస్థుల్లో కలిగిస్తాం. మత ఘర్షణలు, ఫ్యాక్షన్, నక్సలిజం, రౌడీయిజాన్ని కంట్రోల్‌చేసిన చరిత్ర మనది. తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు. కానీ మనం అప్రమత్తంగా ఉండాలి. మనందరిపైనా కేసులు పెట్టారు. జైలుకు వెళ్లాం. అందరికీ కోపం, కసి ఉంది. కానీ కక్ష తీర్చుకునే విధానాలు వద్దు. దాడులకు పాల్పడితే ఎవరినైనా వదిలేది లేదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే మాత్రం అంగీకరించను. నేరస్థులను పట్టుకోవడంలో, విచారణలో ఆలస్యం జరిగితే నేను స్వయంగా విచారణకు వస్తాను. ఇందులో అనుమానం లేదు. హింస వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించేది లేదు. రాష్ట్రంలో హింస అనేది కనిపించ కూడదు. రౌడీలు,నేరస్థులను హెచ్చరిస్తున్నా... ప్రభుత్వం మారింది. తీరుమార్చుకోకపోతే కష్టం అని నేరగాళ్లు తెలుసుకోవాలి. మహిళలపై అఘాయిత్యాల విషయంలో తీసుకునే చర్యలు చూసి నేరం చెయ్యాలంటేనే భయపడే పరిస్థితితీసుకు వస్తామని చంద్రబాబు సీఎం స్పష్టం చేశారు.





# ఉత్తరాంధ్రకు భారీవర్షం ముప్పు

- నేడు తీరం దాటనున్న వాయుగుండం
- రాష్ట్రాన్ని ముంచెత్తిన వానలు
- పొంగుతున్న వాగులు, రోడ్లకు గండ్లు
- నీటమునిగిన వరి చేలు



అల్లూరి జిల్లాలో చింతూరు- కల్లేరు గ్రామాల మధ్య కోతకు గురైన 316వ నెంబరు జాతీయ రహదారి

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. శనివారం సాయంత్రానికి ఒడిశాలోని పూరి తీరానికి వాయవ్యంగా 40 కిమీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. గోపాల్‌పూర్‌కు ఈశాన్యంగా 70 కిమీ దూరంలో ఉంది. చిలక సరస్సు దగ్గరగా ఉన్న ఈ వాయుగుండం గంటకు 3 కిమీ వేగంతో కదులుతోంది. వాయవ్యంగా కొనసాగుతూ ఒడిశా-ఛత్తీస్‌గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. మరో 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లోని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## రాష్ట్రం అతలాకుతలం

ఇలాఉంటే వాయుగుండం ప్రభావంతో గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఏపీలోని పలు జిల్లాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. భారీ వర్షాల కారణంగా పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. గోదావరి ఉపనది శబరికి వరదనీరు పోటెత్తుతోంది. భారీ వరద ప్రవాహంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు- కల్లేరు గ్రామాల మధ్య గండిపడి 316వ నెంబరు జాతీయ రహదారి కోతకు గురైంది. దీంతో ఆ మార్గంలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి.

అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. తాండవ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 365 అడుగులుగా ఉంది. మరోవైపు తాడిగిరి వంతెన పైనుంచి వరద ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షానికి అనకాపల్లి జిల్లాలో వరినాట్లు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని విద్యా సంస్థలన్నింటికీ సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామరాజుపాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది. దీంతో కేడీపేట-చింతపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. మరోవైపు వట్టిగెడ్డ జలాశయం పొర్లుకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. చింతూరు-కుయుగురు మధ్య వంతెన పై నుంచి వాగు ప్రవహిస్తుండటంతో.. ఏపీ, ఒడిశా మధ్య రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పులిచింతల ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం వంద అడుగులకు చేరుకుంది.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరి పంట నీటిలోనే నానుతోంది. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 12 వేల హెక్టార్లకు పైగా వరి నాట్లు నీటమునిగాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 7.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 3 లక్షల 9 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దేవీపట్నం మండలం గండి పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీరు చేరింది. అమ్మవారి ఆలయం వద్ద ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ఆ ఆలయం నుంచి పాపికొండల విహారయాత్ర నిలిచిపోయింది.

## అధికారులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు

భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో అచ్చెన్నాయుడు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అధికారులందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లోనూ క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టం చేశారు. సహాయ చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సేవలు ఉపయోగించాలని అచ్చెన్నాయుడు సూచించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించేలా సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. వాయుగుండం కొనసాగుతున్నందున, మత్స్యకారులెవరూ సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.



# నంగనాచిని నమ్మేదెవరు?

- శాంతిభద్రతలపై ప్రశ్నించే హక్కు జగన్‌కెక్కడిది?
- ఏపీని నాశనం చేయడమే వైఎస్సార్సీపీ లక్ష్యమా?
- ద్రోహులను ఉపేక్షించేది లేదంటున్న ప్రజలు

అమరావతి (చైతన్యరథం): ఏపీలో -ఐదేళ్ల ఆటవిక పాలనతో ప్రజలు, ప్రత్యర్థులను తొక్కుకుంటూ వెళ్లాడు జగన్. ఆ కోపంతోనే -జగన్‌ని అధికారానికి దూరం చేశారు జనం. గత ఎన్నికలలో -కూటమి గెలుపు ప్రజా నమ్మకానికి కొలమానమైతే.. వైసీపీ ఓటమి -జగన్‌మీద ప్రజలకున్న కసికి కొలమానం! పరాభవ ఓటమిని చవిచూసి ప్రజలకు దూరమైన జగన్ -ఇప్పుడు వినుకొండ హత్యోదంతంతో విద్వేష రాజకీయాలకు తెరలేపడం జనానికి చిర్రెత్తిస్తోంది. వినుకొండ వైసీపీ కార్యకర్త జిలానీ చేతిలో హతమైన వైసీపీ కార్యకర్త రషీద్ ఉదంతాన్ని రాష్ట్ర శాంతిభద్రతల సమస్యగా చిత్రీకరించేందుకు జగన్ చేస్తోన్న రాజకీయం -మరో ప్రజాద్రోహమే. ఐదేళ్ల ఏలుబడిలో -రాష్ట్రాన్ని రావణకాష్టం చేసిన జగన్ నైజం జనానికి తెలీంది కాదు. కూటమి ప్రభుత్వం వరుసగా విడుదల చేస్తున్న శ్వేతపత్రాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే -రషీద్ హత్యోదంతాన్ని రాజకీయం చేస్తున్నారన్నది ముమ్మాటికీ నిజం. అధికారంలో ఉన్నపుడు జగన్ సాగించిన మారణకాండను భరించలేకే -ఎన్నికలలో వైసీపీని జనం తిప్పికొట్టారు. గద్దెపై ఉన్నన్నాళ్లూ ప్రజా సమస్యలు పట్టించుకోకుండా.. పరదాలమాటునుంచే పాలన సాగించిన జగన్ -కొత్తగా ప్రజల్లోకొచ్చి 'శాంతి భద్రతల' గురించి మాట్లాడటం ప్రజల సహనానికి పరీక్ష పెడుతోంది.

అధికార మదంతో ప్రజలు, ప్రత్యర్థులను ఊచకోత కోసిన జగన్.. ఇప్పుడు వైసీపీ శ్రేణులను వేటాడుతున్నారంటూ దొంగ ఏడుపులకు దిగడాన్ని జనం నమ్మరుగాక నమ్మరు. ప్రత్యర్థి పార్టీల్లోని కార్యకర్తలను వరుసపెట్టి ఏరేస్తుంటే వెనకేసుకొచ్చిన నీలిమీడియా.. ఇప్పుడు రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయన్న తప్పుడు కథనాలను వండి వారుస్తోన్న పద్ధతి నీచాతినీచమే. జగన్ జమానాలో -చేతిలో అధికారం ఉందన్న ధైర్యంతో హంతకులను, దోపిడీదారులను వెనకేసుకొచ్చిన జగన్ విషపత్రిక.. ఇప్పుడు రాష్ట్రానికేదో అన్యాయం జరిగిపోతున్నట్టు పెడబొబ్బలు పెట్టడం జర్నలిజం స్థాయిని పాతాళానికి తీసుకెళ్లడమే. రాష్ట్ర ప్రజలు సాక్షిని మీడియాగా గుర్తించకపోయినా.. రోజుకొక అబద్ధాన్ని జనంమీదకు విసరడానికి తెగబడటం సిగ్గుచేటు.

2019లో జగన్ పీఠమెక్కింది మొదలు.. 2024లో గళ్లాపట్టి కిందకు లాగేసే వరకూ సాగించిన విధ్వంసకాండ చరిత్రనుంచి చెరిపేయగలిగేది కాదు. తెలుగుదేశం కార్యకర్తల అంతుచూస్తున్నామంటూ బరితెగించి మాట్లాడిన వైఎస్సార్సీపీ నైజాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రోజులన్నీ ఒక్కలా ఉండవని, ప్రజలే మన అంతు చూస్తారన్న గ్రహింపులేకుండా ప్రవర్తించిన వైఎస్సార్సీపీ -మొన్నటి ఎన్నికలలో దిక్కుమాలిన స్థితికి పడిపోయింది. 154 స్థానాలనుంచి 11 స్థానాలకు పడిపోవడమంటే -జగన్ రాక్షస పాలనపై జనమెంత విసుగెత్తిపోయారో అర్థం చేసుకోవచ్చు. సీట్లు తగ్గినా ఓట్ల శాతం తగ్గలేదంటూ సిగ్గుమాలిన ప్రకటనలు చేసిన వైసీపీ -ఇప్పుడు వినుకొండ హత్యోందంతంపై శవరాజకీయానికి దిగడం ఆ పార్టీ నైతిక దిగజారుడుకు పరాకాష్ట.

అధికారంలో ఉన్నప్పుడు సైకో పాలన రుచి చూపించిన జగన్.. ఓడిన తరువాతా సైకో ప్రవర్తనను వదిలిపెట్టకపోవడం పార్టీ శ్రేణులకే నచ్చడం లేదు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వం.. పాలన మొదలెట్టి రెండు నెలలు కాకమునుపే తన సహజ శాడిజం తీవ్రతను బయటపెట్టుకుంటున్నారు జగన్. అధికారం కోసం జగన్ అడుగులకు మడుగులొత్తిన పార్టీ శ్రేణులే -తమను తాము నిందించుకుంటూ దూరమైపోయే పరిస్థితి తెచ్చుకుంటున్నారు. వినుకొండలో పాతపగల కారణంగానే హత్య జరిగిందని, దీన్ని రాజకీయ కోణంలో చూడకూడదంటూ దర్యాప్తు విభాగాలు గట్టిగా చెబుతున్నా.. రాష్ట్ర శాంతిభద్రతలకు లింకుపెట్టి విద్వేషాలకు ఆద్యం పోయడం -జగన్ కుహానా రాజకీయాలకు నిలువుటద్దం! 'పాత పగలు ఎప్పటి నుంచో ఉంటే.. కూటమి అధికారంలోకి వచ్చాకే ఎందుకు కత్తితో నరికాడంటూ' నీలి మీడియా వితండ వాదానికి దిగడం పిచ్చితనం కాకపోదు. 2019 ఎన్నికలకు సరిగ్గా నెలముందే వైఎస్ వివేకా గొంతుపై ఎందుకు గొడ్డలివేటు పడ్డట్టు? ఎవరి గెలుపును ఆశించి.. వివేకా ప్రత్యర్థులు సరిగ్గా ఎన్నికలకు ముందు మహా పాతకానికి ఒడిగట్టినట్టు? శవరాజకీయంతో గద్దెనెక్కిన జగన్ -వివేకా కేసెందుకు తెమల్చలేదు? కోడికత్తి డ్రామాకు కారకులెవరు? ఐదేళ్లుగా కోడికత్తి శ్రీను -బాహ్య ప్రపంచానికి రాకుండా చేస్తున్నదెవరు? 2024 ఎన్నికల ప్రచార సమయంలో -గులకరాయి గురితప్పకుండా జగన్‌కే ఎందుకు తగిలింది? ముఖ్యమంత్రిపై హత్యాయత్నమంటూ కేసులు నమోదు చేసిన పోలీసులు -ఎందుకు నిగ్గు తేల్చలేకపోయారు? ఇవన్నీ ఆయా సమయాలకే ఎందుకు జరిగాయి?లాంటి ప్రశ్నలు నీలి మీడియాకు అప్పుడూ వచ్చివుంటే.. చాలా సందేహాలకు ఇప్పుడూ సమాధానాలు దొరికివుండేవి!

2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చినప్పుడు ఎలాంటి ఘర్షణలు లేవని జగన్ చెప్పుకోవడం సిగ్గుచేటు. క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీ ప్రజా నిర్ణయాన్ని గౌరవించింది కనుక రాష్ట్రం ప్రశాంతంగా ఉంది. అయినా గెలుపు మదంతో తెదేపా క్యాడర్ ఉసురు తీశారు వైసీపీ మూకలు. ఏకంగా ప్రజావేదిక కూల్చివేతతోనే విధ్వంసపు పాలన మొదలెట్టారు జగన్. నీలి మీడియా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తూ.. పాతివ్రత్య కబుర్లు అల్లినంత మాత్రాన -ఇవన్నీ చరిత్రనుంచి చెరిగిపోయే ఉదంతాలు కాదు. ఎన్నికల అనంతర పరిణామాల్లో చిన్న చిన్న ఘర్షణలు చోటుచేసుకోవడం -రాష్ట్ర రాజకీయాల్లో కొత్త కాదు. అలాంటి చిన్ని చిన్ని సంఘటనలను సైతం సాక్షి బూతద్దంలో చూపడం, కొంపలు అంటుకుపోతున్నట్టు వైసీపీ నిత్యం గగ్గోలు పెట్టడం చూసి ప్రజలే అసహ్యించుకుంటున్న పరిస్థితి. పైగా -వైసీపీ పార్టీ శ్రేణులే పాత పగలతో కొట్టుకుచస్తే.. రాష్ట్రంలో శాంతిభద్రతలు మంటగలిసిపోయాయంటూ మాజీ ముఖ్యమంత్రే యాగీ చేయడం -రాష్ట్ర ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్టు? రాష్ట్రాభివృద్ధిపైనా, రాష్ట్ర ప్రజల సంక్షేమంపైనా మాజీ ముఖ్యమంత్రిగా ఏంబాధ్యత స్వీకరించినట్టు. పైగా -ప్రజా తీర్పుతో కూటమి అధికారంలోకి వస్తే.. తన ఓటమిని స్వీకరించలేని వ్యక్తిని రాజకీయాలకు అర్హుడని ఎలా అనుకోవాలి? ఐదేళ్లు రాష్ట్రాన్ని పీడించుకుతిన్న జగన్ -ఓటమి తరువాత ప్రజాసంక్షేమం గురించి ఒక్కమాటా మాట్లాడ లేదు. 'తాము అధికారంలో ఉండివుంటే..' అంటూ సొల్లు చెప్పడం, తన పార్టీని అణగదొక్కేస్తున్నారన్న అబద్ధాల ప్రచారం తప్ప.. రాష్ట్రానికి పనికొచ్చే కార్యక్రమం ఒక్కటైనా తీసుకున్నారా?

ఐదేళ్లూ అధికారంలో ఉన్నపుడు ఏ అంశంమీదా బాధ్యతాయుతంగా ప్రవర్తించని జగన్.. ప్రజలు గెలిపించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు గుప్పించే నైతిక హక్కు ఉంటుందా? అసమర్థ పాలకుడిగా ప్రజల నుంచి ఛీత్కారం అందుకున్న జగన్‌కు -సమర్థనీయ పాలన గురించి చంద్రబాబుకు చెప్పే సాహసం చేయొచ్చా. తన వెనుక చీకటి పెట్టుకుని -వెల్తురును వేలెత్తిచూపే వ్యక్తులను ఏమనాలి? చిత్తశుద్ధి రాజకీయాలతో ప్రజలకు చేరువవుతున్న యువనేత లోకేష్‌ను బద్నాం చేయడానికి నీలిమీడియా ప్రచురిస్తున్న కక్కుర్తి కథనాల్లోని వాస్తవాలను ప్రజలు గ్రహించలేరా? బూతులు మాట్లాడిన వాళ్లకే టికెట్లు ఇస్తామని, హంతకులకే మంత్రి పదవులంటూ వైసీపీ నియమావళిని రూపొందించిన జగన్ -ఎన్ని రాతలు రాయిస్తే మాత్రం లోకేష్ ప్రతిష్టకు మచ్చ తేగలరు?

వినుకొండ ఘటనను ఉదహరిస్తూ రాష్ట్రంలోని శాంతిభద్రతలపై ప్రధాని మోదీకి జగన్ ఫిర్యాదు చేయడం.. ఆయన అజ్ఞానాన్ని బయటపెట్టుకోడవమే. పైగా -ఇంత జరుగుతున్నా కేంద్రంలో చలనం లేదంటూ నీలిమీడియాలో తప్పుడు కథనాలు రాయడం మరీ నీచం. దాడులు జరగకుండా చర్యలు చేపట్టమంటూ చంద్రబాబు ప్రభుత్వానికి సలహా ఇవ్వలేని దుస్థితిలో కేంద్రం ఉందంటూ రోత రాతలు రాయడం నీలిమీడియాకే సాధ్యం. అధికారంలో ఉన్నన్నాళ్లూ -తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం వద్ద తాకట్టుపెట్టిన జగన్.. ఏముఖం పెట్టుకుని కేంద్రాన్ని అడగగలుగుతారు? వైసీపీ ఎంపీల మద్దతు కేంద్రానికి కీలకమైన సందర్భంలోనూ రాష్ట్ర ప్రగతికి పీసమెత్తు సహకారం సాధించలేని జగన్.. సమర్థ పాలకుడు చంద్రబాబు సర్కారుపై పెద్దరికం చూపించమని అడగడమే పెద్ద తప్పు. రాజకీయాలపై కనీస అవగాహన లేని వైసీపీ.. రాష్ట్రంలో గందరగోళం సృష్టించే లక్ష్యంతోనే కదులుతోందని -ఏ సామాన్యుడిని అడిగినా చెబుతాడు. అధికారమిచ్చిన ప్రజలకే ద్రోహం చేసి, అదే ప్రజలచేత ఛీకొట్టించుకున్న జగన్ -చంద్రబాబు పాలనపై బురదజల్లే ప్రయత్నం చేయడం ఆయన అజ్ఞానానికి పరాకాష్ట. ఎన్నికలతో రాక్షసుడి పీడ విరగడైందని ప్రజలు సంతోషంగా ఉన్న సమయంలో -ప్రజాక్షేత్రానికి మళ్లీ వస్తానంటున్న జగన్‌ను చూసి జనం శివాలెత్తుతున్నారు. 'భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తానన్న' ముఖ్యమంత్రి చంద్రబాబే తమను రక్షించాలని బలంగా కోరుకుంటున్నారు.

## జగన్‌తో రాష్ట్రానికి చెడ్డపేరు

- అభివృద్ధిని అడ్డుకోవటమే ఆయన ధ్యేయం
- కేంద్రమంత్రి పెమ్మసాని ధ్వజం



అమరావతి: జగన్ వల్ల రాష్ట్రానికి చెడ్డపేరు వస్తోందని కేంద్ర రూరల్ డెవలప్ మెంట్, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయని, ఇందుకు నిరసనగా దేశ రాజధాని ఢిల్లీలో ధర్నా చేస్తామని వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రకటించడంపై పెమ్మసాని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవటమే జగన్ రెడ్డి ఏకైక ధ్యేయమని ధ్వజమెత్తారు. జగన్ కు నిరసన తెలిపే అర్హత ఎక్కడుంది? మాచర్లలో చంద్రయ్యను అతి కిరాతకంగా చంపారు. అదీ... రాజకీయ హత్య అంటే! వినుకొండలో ఎవరో ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన గొడవను రాజకీయం చేయాలని చూస్తున్నారు. వినుకొండలో జరిగింది రాజకీయ హత్య ఎలా అవుతుంది? మాచర్లలో జరిగింది రాజకీయ హత్య. ఆ రోజు సీఎంగా జగన్ చేసిందేమిటి.. బయటికి వచ్చారా.. మాచర్ల వెళ్లారా అని పెమ్మసాని నిలదీశారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రాన్ని అత్యంత అవినీతిమయంగా, ఘోరంగా, అభివృద్ధి అనేది లేకుండా చేశారు. జగన్ గురించి ఎవరిని అడిగినా చెబుతున్నారు. ఢిల్లీలోనే కాదు, ఈశాన్య రాష్ట్రాలకు కూడా ఆయన ఖ్యాతి పాకిపోయిందని పెమ్మసాని ఎద్దేవా చేశారు.

చైతన్యరథం

# అవయవ దానం ఆదర్శనీయం

- శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారు
- తాను చనిపోతూ నలుగురుని బతికించిన చల్ల శ్రీనివాస్
- మంత్రి అచ్చెన్నాయుడు నివాళి



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా సంత బొమ్మాళి మండలం గోవిందపురం పంచాయతీ జొన్నలపాడు గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాస్ అనే 25 ఏళ్ల యువకుడు తాను చనిపోతూ నలుగురికి ప్రాణం పోశాడని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ మృతి చాలా బాధాకరమని అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ తల్లిదండ్రులు తమ బిడ్డ అవయవాలను దానం చేయాలనే నిర్ణయంతో కిడ్నీ,గుండె, కాలేయంతో పాటు ఇతర అవయవాలను ఆసుపత్రికి అప్పగించడం ఆదర్శ నీయమని అన్నారు. శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న

# సీపీఐ శ్రేణులపై కేసులు ఎత్తేయండి

**- మంత్రి లోకేష్‌కు సీపీఐ నేతలు రామకృష్ణ, ముప్పాళ్ళ వినతి**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వివిధ ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాల సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో సీపీఐ, అనుబంధ ప్రజా సంఘాల శ్రేణులపై నమోదైన కేసులను తొలగించాలని రాష్ట్ర విద్యా,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ,సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావులు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సీపీఐ, అనుబంధ సంఘాల శ్రేణులపై నమోదైన కేసుల వివరాలతో కూడిన జాబితాను మంత్రికి అందజేశారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ తప్పనిసరిగా వీటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీపీఐ నేతలకు హామీ ఇచ్చారు.

# మాస్టర్స్ పట్టా పొందిన అన్నా కొణిదెల

**అభినందనలు తెలిపిన పవన్‌కళ్యాణ్**



అమరావతి(చైతన్యరథం): నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌లో వైభవంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా పట్టా స్వీకరించారు. ఆగ్నేయాసియా దేశాల కళలు, సామాజిక విజ్ఞానం (ఆర్ట్స్/సోషల్ సైన్సెస్)లో ఆమె మాస్టర్స్ చేశారు. పట్టా పొందినందుకు సతీమణికి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. అన్నా లెజినోవా రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో చదివా రు. అక్కడ ఓరియంటల్ స్టడీస్‌లో హానర్స్ పట్టా పొందారు. ఆసియా దేశాల చరిత్ర, భాషలు, జీవన విధానంపై అధ్యయనానికి తొలుత డిగ్రీ పొందారు. ఆ అధ్యయనంలో థాయ్‌లాండ్ చరిత్ర ఒక ప్రత్యేక సబ్జెక్ట్‌గా ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూని వర్శిటీలో ఉండగానే మూడు భాషలు కూడా నేర్చుకున్నారు. ఆ తర్వాత బ్యాంకాక్‌లోని చులాలాంగ్‌కార్న్ యూనివర్సిటీ నుంచి థాయ్ స్టడీస్‌లో మొదటి మాస్టర్స్ డిగ్రీ సాధించారు.

### మరో గల్ఫ్ బాధితుడికి

# మంత్రి లోకేష్ భరోసా

- స్వస్థలానికి తీసుకొస్తానని హామీ
- మోసగించిన ఏజెంట్ ఎడారిలో ఒంటెల మధ్య పడేశాడని బాధితుడి ఆవేదన
- అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఎక్స్‌లో వీడియో
- వెంటనే స్పందించిన మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ దుర్భర జీవితం గడుపుతున్న రాష్ట్రానికి చెందిన మరో వ్యక్తికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. నాలుగు డబ్బులు సంపాదించుకుందామనే ఆశతో కువైట్ వెళ్లి ఏజెంట్ చేతిలో మోసపోయి ఎడారిలో చిక్కుకుపోయిన కడప జిల్లాకు చెందిన శివ అనే వ్యక్తిని ఇటీవలే నారా లోకేష్ ఆదుకుని స్వస్థలానికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ కోవలోనే తాజాగా సౌదీఅరేబియాలో అష్టకష్టాలు పడుతున్న వీరేంద్ర అనే వ్యక్తి వీడియో చూసి లోకేష్ స్పందించారు. నకిలీ ఏజెంట్ చేతిలో తాను మోసపోయి దుర్భర జీవితాన్ని గడుపుతున్నానని వీరేంద్ర కుమార్ ఎక్స్ వేదికగా వీడియో పోస్ట్ చేశాడు. ఖతార్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి... తనను మోసం చేసి సౌదీలోని ఎడారిలో ఒంటెల మధ్య పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అనారోగ్యంతో తాను బాధపడుతున్నానని, ఇక్కడ బతకలేకపోతున్నానని చెప్పాడు. వీరేంద్ర వీడియో చూసి నారా లోకేశ్ స్పందించారు. ధైర్యంగా ఉండాలని, స్వస్థలానికి తీసుకొచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.



బాధితుడు వీరేంద్ర కుమార్

# వ్యవసాయాన్ని పండుగలా మారుస్తాం

- గత పాలకుల నిర్లక్ష్యంతోనే ముురుగు సమస్య
- సాగునీటి కాల్వలన్నీ తూడు, మట్టితో నిండిపోయాయి
- వీలైనంత త్వరగా సాగునీటి కాల్వల్ని శుభ్రం చేయండి
- సాగునీటి రంగ సమస్యలపై కలెక్టర్‌తో మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): ఎడతెరిపి లేని వర్షాల కారణంగా తలెత్తిన వరదలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. ఈ మేరకు కృష్ణా జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బందితో ఫోన్లో మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం, చేతకానితనం కారణంగానే ప్రస్తుతం జిల్లాలో వర్షాల కారణంగా ముంపు తలెత్తిందన్నారు. వర్షాలకు నీరు పారే అవకాశాలు లేకుండా పోయాయి. గత ఐదేళ్ల కాలంలో ఏరోజు కూడా ప్రజల సమస్యలపై దృష్టి సారించకుండా దోచుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. కాలువల గట్లు బలోపేతం చేయాలి. కాలువల్లో తూడు తొలగించాలి. ఎంత వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గత రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 21.4మి.మీల వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజుల పాటు వర్షం కొనసాగే అవకాశం ఉంది. ఇదే సమయంలో సాగుకు రైతులు సిద్ధమయ్యారు. వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రకాశం బ్యారేజీకి ఇన్ ఫ్లో పెరిగిందని, గేట్లు తెరిచిన తర్వాత దిగువ ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అదే సమయంలో వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మురుగు కాల్వలు తక్షణమే శుభ్రం చేయాలన్నారు. బ్లీచింగ్ చల్లి వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతన్నాయని, వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్, మున్సిపల్ అధికారుల్ని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

# హత్యల సంస్కృతి జగన్ రెడ్డిదే

**- మండిపడ్డ మంత్రి అనగాని**



అమరావతి: హత్యలు చేసే సంస్కృతి జగన్‌రెడ్డిది, వైసీపీదేనని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం సీఎం నివాసం వద్ద మీడియాతో అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యాలన్నింటినీ కూటమి ప్రభుత్వానికి జగన్‌రెడ్డి అంటగడుతున్నారని మండిపడ్డారు. పార్టీ మారనందుకు తమ నేత తోట చంద్రయను హత్య చేసిన సంస్కృతి వైసీపీదన్నారు. టీడీపీ ప్రభుత్వం హత్యా రాజకీయాలను అసలు ప్రోత్సహించదన్నారు. తోట చంద్రయ్య లాగా ఎంతో మంది టీడీపీ నేతలను జగన్‌రెడ్డి హత్య చేయించారని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని జగన్ ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ళలో టీడీపీ అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తే జగన్‌రెడ్డి హేళన చేశారని, నిండు సభలో మాజీ ముఖ్యమంత్రి అని కూడా చూడకుండా తమ పార్టీ అధినేతను అవమానించారని, తమ దళిత ఎమ్మెల్యేపై దాడి చేశారని, దీన్ని గమనించే ప్రజలు 11 సీట్లే గెలిపించారని , అయినా జగన్ రెడ్డికి బుద్ధి రాలేదన్నారు. జగన్ రెడ్డి బెదిరింపులకు బెదిరేవారు ఎవరూ లేరన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి శవ రాజకీయాలను మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజలకు ఉపయోగపడే చర్చల్లో పాల్గొంటే మంచిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవు చెప్పారు.

5 ఏళ్ల పాటు నేరాలు, ఘోరాలతో రాష్ట్రాన్ని నేరాంధ్రగా మార్చిన జగన్ రెడ్డి నేడు రాష్ట్రపతి పాలన గురించి మాట్లాడటం విడ్డూరమని మంత్రి విమర్శించారు. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్, మాచర్లలో తోట చంద్రయ్య, మదనపల్లిలో ఫాతిమా.. ఇలా వైసీపీ పాలనలో జరిగిన దారుణ హత్యలు చాలానే ఉన్నాయన్నారు. ఎన్డీయే కూటమి నెల రోజుల పాలనకే రాష్ట్రపతి పాలన కావాలంటే..మరి నాడు మీ అరాచక పాలనకు మిమ్మల్ని ఈ పాటికి దేశ బహిష్కరణ చేసి ఉండాలని దుయ్యబట్టారు. ఇకనైనా మీ వంకర బుద్ధి మార్చుకోకపోతే కచ్చితంగా ప్రజలే మిమ్మల్ని దేశం నుంచి తరిమికొడతారనే విషయం జగన్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఢిల్లీలో ధర్నా చేసేముందు ఆంధ్రలోని గల్లీగల్లీలో జగన్ అరాచక పాలనకు ఆనవాళ్లుగా మిగిలిన బాధితుల కాళ్ళ మీద పడి క్షమాపణ కోరితే ప్రజలు హర్షిస్తారని మంత్రి అనగాని హితవు పలికారు.

# బ్రాండ్ ఇమేజ్.. బడా డామేజ్!?

**రాష్ట్రంపై పగబట్టిన విధ్వంస పాలకుడు జగన్ -ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు భారీ కుట్రపన్నుతున్నట్టే కనిపిస్తోంది. గద్దెనెక్కిన దగ్గర్నుంచీ అభివృద్ధి, సంక్షేమం దిశగా చంద్రబాబు అలుపెరుగని పరుగులు తీస్తుంటే.. గోతులు తవ్వే ప్రణాళికా రచనలో జగన్ నిమగ్నమైనట్టే కనిపిస్తోంది. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడుల తెచ్చేందుకు చంద్రబాబు పరితపిస్తుంటే.. శాంతిభద్రతలు విచ్ఛిన్నమన్న దుష్ప్రచారంతో ఇన్వెస్టర్లను భయపెట్టాలని జగన్ చూస్తున్నాడు. అబద్ధాల కథనాలను వండివార్చి.. రాష్ట్రాన్ని అయోమయంలో నెట్టేందుకు నీలిమీడియా తెగబడుతోంది.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టింది మొదలు రాష్ట్రంలో పాలనను ఎలా గాడిలో పెట్టడంపైనే దృష్టిపెట్టారు చంద్రబాబు. అర్థాంతరంగా ఆగిన అమరావతి నిర్మాణం ఎలా పూర్తి చేయాలి? విధ్వంసానికి గురయిన పోలవరం పనులెలా మొదలెట్టాలి? రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా తేవాలి? యువతకు ఉపాధి అవకాశాలు ఎలా కల్పించాలి?... ఇది చంద్రబాబు నాయుడి తపన. కుప్పకూలిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలంటే కేంద్రం సహకారం అనివార్యం. అందుకే నెల రోజులలో రెండుసార్లు ఢిల్లీ వెళ్ళి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి సాయం చేయాలంటూ అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సభ్యులకు పాలన ఎలా ఉండాలో దిశా నిర్దేశం చేస్తున్న చంద్రబాబు. పార్లమెంట్ సభ్యులు కేంద్రంతో ఎలా వ్యవహరించాలో నొక్కినొక్కి చెబుతున్నారు. కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణ సర్కారులో టీడీపీ భాగస్వామ్యం కీలకమైన తరుణంలో కోరిన పదవులు వచ్చి పడతాయి. కానీ పదవుల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా చంద్రబాబు పని చేస్తున్నారు.

ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసానికి విసిగి వేసారిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడడానికి ఎంత ఆవేశంగా.. ఎంత ఆలోచనతో ఓటు వేశారో కళ్ళారా చూశాం. తెలుగుదేశం- జనసేన- బీజెపి కూటమికి 164 సీట్లు కట్టబెట్టిన జనం.. జగన్‌రెడ్డి పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారంటే వారి ఆకాంక్ష స్పష్టమవుతోంది.

కానీ రాష్ట్రంలో ఏంజరుగుతోంది? వైసీపీ దుష్పరిపాలనా పరిణామాలు పూర్తిగా అంతం కాలేదు. జగన్‌రెడ్డి అనుచర (అసుర) గణం అరాచకాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఆనాడు ప్రతిపక్ష టీడీపీ శ్రేణులపై దాడులు చేసి.. బాధితులపైనే బురదజల్లాడు జగన్. ఇప్పుడూ అదే పరిస్థితి రాష్ట్రం నలుమూలలా కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా టీడీపీ శ్రేణులది బాధితుల పాత్రే అవుతోంది. వైసీపీ అరాచకాలకు ఏదోక మూల టీడీపీ క్యాడర్ బలవుతూనే ఉంది. కూటమి ప్రభుత్వంపై వైసీపీ కాలకూటం విషం గక్కుతోంది. నీలి మీడియా చంద్రబాబు పాలనపై తప్పుడు రాతలు రాస్తూ.. విద్వేషపు కూతలు కూస్తూ.. ప్రజల దృష్టి మళ్ళించే ప్రయత్నం చేస్తోంది. వైసీపీ పెయిడ్, పేటీఎం సోషల్ మీడియా రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందంటూ గగ్గోలు పెడుతూనే ఉంది. ఇదంతా -ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు జగన్ చేస్తోన్న కుట్ర. చంద్రబాబు పుణ్యమా అని ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంటే.. చూసి ఓర్వలేక దానిని దెబ్బ తీసేందుకు దేనికైనా సిద్ధపడుతున్నాడు జగన్.

జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంతంత ప్రగల్భాలు పలికి ఇంత దారుణంగా ఓడిపోయిన తర్వాత ఏ మొహం పెట్టుకొని ప్రజల మధ్యకు రాగలడు? అసలు రాష్ట్రంలో ఉంటాడా? విదేశాలకు పారిపోతాడా? అని అనుకున్న వారందరూ జగన్ గురించి చాలా తక్కువ అంచనా వేశారనే చెప్పవచ్చు. తాడేపల్లి, బెంగళూరు ప్యాలస్‌లలో నెలరోజులు మేథోమథనం చేసిన తర్వాత ఇకపై ఏవిధంగా ముందుకు సాగాలో జగన్ కుట్రతో వచ్చినట్టే కనిపిస్తోంది. చేతిలో ఉన్న బలమైన మీడియా, సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని గట్టిగా దుష్ప్రచారం చేస్తూ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ తప్పటడుగులు వేసేలా చేయడమే వ్యూహమని జగన్ తాజా ట్వీట్ స్పష్టం చేస్తోంది.

ఇప్పటికే వినుకొండ బురదని చంద్రబాబుకి పూసేందుకు నానా ప్రయత్నాలు చేశాడు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ మీడియా సంస్థలని ట్యాగ్ చేస్తూ జగన్ ట్వీట్ వేశారు. దాని సారాంశం 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. శాంతి భద్రతలు క్షీణించాయి. వినుకొండ హత్యోదంతమే నిదర్శనం. రాష్ట్ర పరిస్థితులపై ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు దృష్టి పెట్టాలని కోరుతున్నాను' అంటూ జగన్ చేస్తోన్న యాగీ వెనుకవున్న కుట్ర అర్థం చేసుకోలేనిదేం కాదు. జాతీయ మీడియా సంస్థలకూ టాగ్ చేయడాన్ని గమనిస్తే జగన్ యధాలాపంగా శాంతి భద్రతలు క్షీణించాయని మాట్లాడటం లేదని, ఇది ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే వ్యూహమని అర్థం చేసుకోవచ్చు. నేడు కాకపోతే రేపైనా చంద్రబాబు ప్రభుత్వం తనపై రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటుందని జగన్‌రెడ్డికి తెలుసు. కనుక జగన్ రాష్ట్రం విడిచి పారిపోతాడని అందరూ అనుకున్నారు. కానీ టీడీపీకంటే ముందే, వేగంగా చెత్త వ్యూహంతో చంద్రబాబు ప్రభుత్వం తన జోలికి రాకుండా ఎదురుదాడి వ్యూహాన్ని అమలు చేస్తున్నాడు. చంద్రబాబుపట్ల ఉన్న నమ్మకంతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని జగన్‌కు తెలుసు. చెప్పింది చేయగల చంద్రబాబు.. 'సంపద సృష్టించి'.. ప్రజలకు సంక్షేమ ఫలితాలు అందిస్తారనీ తెలుసు. ఇదే జరిగితే వైసీపీ ఉనికికే ప్రమాదమనీ జగన్‌కు తెలుసు. ఆ ప్రమాదం నుంచి బయటపడటానికే -భయంకరమైన కుట్రకు రంగం సిద్ధం చేస్తున్నాడు.



- బొల్ల సతీష్‌బాబు
తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్

'ఒక్క ఛాన్స్' అని అడిగి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టిన జగన్ -ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకుని అరాచకం సృష్టించాలన్నదే కుట్ర లక్ష్యం. వినుకొండలో వైసీపీ కార్యకర్తలు ఇద్దరు కొట్టుకుని అందులో ఒకరు మరణిస్తే ఏదో మారణహోమం జరిగినట్లు గగ్గోలు పెట్టిన జగన్ -ఢిల్లీ వేదికగా రచ్చ చేయాలని చూడటం వెనుక అంతరార్థం అదే. కానీ ఐదేళ్లలో జగన్‌రెడ్డి, అతని అనుచరగణం అకృత్యాలపై చంద్రబాబు ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోందన్నది జగద్విదితం. వైసీపీ దుర్మార్గాలపై చర్యలు తీసుకునే విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతోంది. తప్పించుకోవడానికి అవకాశం లేకుండా ఉచ్చు బిగుస్తోన్న పరిస్థితులను అర్థం చేసుకున్న జగన్ -ఢిల్లీ డ్రామాకు తెరలేపినట్టు కనిపిస్తోంది.

ప్రస్తుత ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై గత ప్రభుత్వం జరిపిన దాడిపై ఎలా కేసు నమోదు చేశారో... మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకల దాడిపై దర్యాప్తు ఏవిధంగా ముందుకెళ్తుందో.. కృష్ణా జిల్లా గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు ఏవిధంగా రీ ఓపెన్ అయ్యిందో.. అదేవిధంగా డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కరోనా సమయంలో మాస్కులు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌పై పిచ్చోడు ముద్రవేసి మరణానికి కారణమైన ప్రతీ ఒక్కరిపైనా చట్టపరమైన చర్యలకు సిద్ధమవ్వాలి. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన పాపానికి అమరనాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి సజీవదహనం చేసిన నేరస్థులకు శిక్షలు పడాలి. జగన్‌రెడ్డికి జిందాబాద్ చెప్పాలని పీక మీద కత్తిపెట్టినా చలించకుండా జై తెలుగుదేశమంటూ బలైపోయిన చంద్రయ్య ఆత్మార్పణకు సమాధానమివ్వాలి. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పాల్పడిన ఇటువంటి దాష్టీకాలు కోకొల్లలు. వాటన్నింటిపైనా చర్యలు తీసుకోవడం కక్ష సాధింపు కాదు.. ధర్మ పరిరక్షణ!

32 సీబీఐ, ఈడి కేసులున్న జగన్‌రెడ్డిపై చర్యలేవంటూ రాష్ట్ర ప్రజలూ ఆసక్తిగా చూస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని శుక్రవారం విచారణలు ఎగ్గొట్టిన జగన్‌రెడ్డి, మాజీ అయ్యాక కూడా కోర్టు మెట్లు ఎందుకు ఎక్కడం లేదు? రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుపడుతున్న భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తామని -ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీకి ఇప్పుడు సమయం వచ్చింది. ప్రజా ప్రభుత్వంమీద పగతో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రకు తెరలేపుతున్న భూతాన్ని భూస్థాపితం చేయాల్సిన తరుణమిదేనని రాష్ట్ర ప్రజలు బలంగా నమ్ముతున్నారు. శాంతిభద్రతల సాకుతో రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రానికి జగన్ ఫిర్యాదు చేయడం కాదు.. పాశవిక పాలకుడి పీచమణచటానికి రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రంతో సంప్రదింపులు జరపాలన్నది ప్రజల ఆశ, కొరిక. జగన్‌పై కేసుల దర్యాప్తు వేగం పుంజుకుంటే.. భూతం భూస్థాపితమైనట్టేనన్న ఆశ కనబరుస్తున్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి పునరంకితమైన ముఖ్యమంత్రి చంద్రబాబు.. -జగన్ కుట్ర భగ్నానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారోనన్న ఆసక్తి సర్వత్రా కనిపిస్తోంది.

## బీసీ హాస్టళ్లలో వసతులపై నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదు

- వ్యాధులు వ్యాపించకుండా మెరుగైన చర్యలు తీసుకోవాలి
- భోజనం, తాగునీరు విషయంలో రాజీ పడొద్దు
- అధికారులకు మంత్రి సవిత ఆదేశాలు



విజయవాడ(చైతన్యరథం): బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించిన అధికారులను ఉపేక్షించబోనని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. వర్షాలు పడుతుండటం, సీజనల్ వ్యాధులు వ్యాపించేఅవకాశం ఉండటంతో తక్షణమే హాస్టళ్లలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, భోజనం, వసతుల విషయంలో రాజీపడకుండా చూసుకోవాలని సూచించారు. మన ఇంట్లో పిల్లలను ఏ విధంగా చూసుకుంటామో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో హాస్టళ్లలోని పిల్లలవిషయంలోనూ అదేవిధమైన శ్రద్ధచూపాలని తెలిపారు. ఇప్పటికే హాస్టళ్లను పరిశీలించామని, చాలా చోట్ల వసతులు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వివరించారు. ప్రధానంగా డయేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసు కోవాలని ఆదేశించారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై చాలాచోట్ల ఫిర్యాదులు అందాయని పరిష్కారానికి చర్యలుతీసుకోవాలని సూచించారు. వసతుల విషయంలో రాజీ పడే అధికారులను ఉపేక్షించబోనన్నారు. అన్ని హాస్టళ్లలో కూడా విధిగా నిర్వహణ చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం కల్పించినప్పుడే మరింత మెరుగ్గా చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

## పెదవాగుకు వరదతో 12 గ్రామాలకు తీవ్ర నష్టం

### మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు/వేలేరుపాడు(చైతన్యరథం): పెదవాగుకు ఆకస్మిక వరదల కారణంగా ఏలూరు జిల్లాలో 12 గ్రామాల తీవ్రంగా దెబ్బతిన్నాయని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. వేలేరు పాడు మండలంలో శనివారం వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి సహాయక చర్యలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. పెద వాగు ప్రాజెక్ట్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉందని చెప్పారు. గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులో అధికంగా వరద నీరు చేరుకోవడంతో పెదవాగు ప్రాజెక్ట్ 200 మీటర్ల మేర దెబ్బతినడంతో వరద నీటితో వేలేరుపాడు, కుక్కునూరు మండలంలోని 7 గ్రామ పంచాయతీల పరిధిలోని 12 గ్రామాలు దెబ్బతిన్నాయన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం వరదల కారణంగా 7,450 ఎకరాలలో వరి పంట దెబ్బతిందని, 290 ఎకరాల్లో వరి నారుమళ్లు దెబ్బతిన్నా యని వివరించారు. 106 ఎకరాల్లో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయన్నారు. రోడ్లు భవనాల శాఖకు సంబంధించి 5 కిలోమీటర్ల మేర 126 ప్రదేశాలలో రోడ్లు దెబ్బతిన్నా యని, రూ.4 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. తాగునీటి వసరులకు సంబంధించి 32 మోటార్లు దెబ్బతిన్నాయని, 23 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. వరద నీరు తగ్గిన వెంటనే నష్టాలపై గణన చేపట్టడం జరుగుతుందన్నారు. వరదలలో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుం టుందని మంత్రి స్పష్టం చేశారు. మూడురోజులుగా ముఖ్యమంత్రి వరద పరిస్థితిపై జిల్లా యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు వివరాలను అడిగి తెలుసుకుంటున్నారని, బాధితులకు పూర్తిస్థాయిలో సహాయ కార్యక్ర మాలు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు సేవలు అందిస్తు న్నందుకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును మంత్రి పార్థసారథి అభినందించారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్‌కుమార్ ఉన్నారు.

# మీరే న్యాయం చేయాలి...

- సీఎం చంద్రబాబుకు వైసీపీ బాధితుల మొర
- వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజానీకం
- తన భూమి పరిహారం కొట్టేశారని ఆచంట మహిళ ఆవేదన
- సంతకాల ఫోర్జరీపై చిలకలూరిపేట డ్వాక్రా మహిళల ఫిర్యాదు
- విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ





అమరావతి(చైతన్యరథం): మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి శనివారం సీఎం చంద్రబాబు వినతులు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసు కున్నారు. ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి సీఎం వస్తుండటంతో పెద్దఎత్తున దివ్యాం గులు, వృద్ధులు వచ్చి తమ బాధలు చెప్పుకుంటున్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో తాము ఎలా బాధితులు అయిందీ వివరించారు. వైసీపీ నేతలు అక్రమంగా లాక్కున్న తమ ఆస్తులను తిరిగి తమకు అప్పగించేలా చూడాలని కోరారు. సంతకాలు ఫోర్జరీ చేసి బ్యాంకుల్లో రుణాలు తీసుకొచ్చారని యాని మేటర్లపై డ్వాక్రా సంఘాల సభ్యులు ఫిర్యాదు చేశారు. వారి సమస్యలు విన్న చంద్రబాబు పరిష్కారానికి హామీ ఇచ్చారు.

### వైసీపీ నేతలు భూమిని ఆక్రమించారు... న్యాయం చేయండి

ఆచంట నియోజకవర్గం వెంకటాలచెరువుకు చెందిన పిల్లి పార్వతి అనే మహిళ తన భూమిని వైసీపీలోని తమ బంధువులు ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆమె మాటల్లో "15 ఏళ్ల క్రితం వెంకటాలచెరువులో రూ.23 లక్షల పెట్టి 15 సెంట్ల స్థలం కొన్నాను. ఉపాధి నిమిత్తం నేను కువైట్‌కు వెళ్లాను. 2021లో కువైట్ నుండి వచ్చే సరికి నా స్థలానికి ఉన్న ఫెన్సింగ్ తొలగించారు. నా స్థలానికి వెనకవైపు ప్రాంతంలో గత ప్రభుత్వం సెంటు పట్టా స్థలాలు ఇచ్చింది. ఆ స్థలాలకు దారి లేదు. దాని కోసం నా 15 సెంట్ల స్థలాన్ని వైసీపీలో ఉన్న మా బంధువులు అధికార అండ తో లాగేసుకున్నారు. నేను చనిపోయినట్లు చెప్పి నా సోదరి కుమారుడు గుబ్బ శ్రీనివాస్ పేరుపై తప్పుడు పత్రాలు సృష్టించారు. నేను ప్రశ్నిస్తే గుబ్బల శ్రీనివాస్, సతీష్, నాగేశ్వర రావు, వరలక్ష్మితో పాటు మరికొంత మంది కలిసి దాడి చేసి గాయపరిచారు. పోలీసులకు చెప్పినా నాడు పట్టించుకోలేదు. దారికోసం కొంత స్థలం పోగా మిగిలిన 5 సెంట్ల స్థలాన్ని సెంటు పట్టాలలో కలిపారు. ఈ 15 సెంట్లకు ప్రభుత్వం నుంచి పరిహారాన్ని వారు పొందా రు. స్థలం కోసం నేను పోరాటం చేస్తుండటంతో రూ.60 లక్షలు చెల్లిస్తే తిరిగి స్థలం అప్పగి స్తామని అంటున్నారు. నా స్థలం కొట్టేసిందే కాకుండా నాపైనే కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. కోర్టు కేసుల వల్ల ఉపాధి కోసం కువైట్ కూడా వెళ్లలేకపోతున్నాను. నా స్థలాన్ని తిరిగి నాకు ఇప్పించండి" ముఖ్యమంత్రి వద్ద విలపించారు. సావధానంగా సమస్యను విన్న చంద్రబాబు తిరిగి స్థలం వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.

### యానిమేటర్లు సంతకాలు ఫోర్జరీ చేశారు

చిలకలూరిపేట నియోజకవర్గం, తిమ్మాపురంనకు చెందిన అనీలా డ్వాక్రా సంఘ సభ్యులు సీఎంను కలిశారు. గ్రూపు సభ్యుల అనుమతి లేకుండా యానిమేటర్లు తమ సంతకాలు ఫోర్జరీలు చేశారని, యూనియన్, గోదావరి బ్యాంక్‌లో రూ.30 లక్షల రుణాలు తీసుకున్నారని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. తాము పోలీసులను ఆశ్రయించగా 5 నెలల్లో సొమ్ము తిరిగి ఇస్తామని అంగీకారం పత్రం రాసిచ్చినప్పటికీ నేటికీ ఆ సొమ్ము చెల్లించలేద న్నారు. పైగా పోలీసులతో కుమ్మక్కై బెదిరిస్తున్నారని తెలిపారు. రుణం సొమ్ము చెల్లించాలని బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణ చేయించి నిందితులపై చర్యలు తీసుకుని సొమ్మును రికవరీ చేయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

















చైతన్యరథం

# జగన్... మీ నరమేధాలకు సమాధానం చెప్పు?

## టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య బహిరంగ లేఖ

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఎందుకు ఊచకోత కోశావు?
- 2027 మంది మహిళలపై అఘాయిత్యాలకు ఏం చెబుతావు
- హతుల కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదు?
- హంతకులకు ఎందుకు అండగా ఉన్నావు?
- అధికార దాహంతో మళ్లీ శవ రాజకీయాలా?
- మీ హయాంలో నేరాలు, ఘోరాల చిట్టా కనిపించలేదా?
- వీటికి జవాబు చెప్పి ఢిల్లీ పర్యటనపై ఆలోచించండి
- బాబును దించుతానని పగటి కలలు కనడం సబబేనా?
- మీ హయాంలో నేరాలు, ఘోరాల చిట్టా కనిపించలేదా?
- రాష్ట్రపతి పాలనపై అవగాహన లేదని అర్థమైంది
- రాజ్యాంగం గురించి తెలుసుకునే ప్రయత్నం ఎందుకు చేయరు?
- చట్టాలను గౌరవించి కోర్టుకు హాజరుకండని హితవు

అమరావతి(చైతన్యరథం): వైసీపీ పాలనలో జరిగిన హత్యలపై సమాధానం చెప్పి ఢిల్లీ పర్యటన గురించి ఆలోచించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య హితవు పలికారు. ఈ మేరకు శనివారం వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. వినుకొండలో మీ పార్టీ కార్యకర్తలు వ్యక్తిగత తగాదాల నేపథ్యంలో దాడి చేసుకోవడం, ఆ క్రమంలో జిలానీ అనే వ్యక్తి రషీద్ అనే వ్యక్తిని నరికి చంపితే శవ రాజకీయాలకు తెరలేపడం చూస్తే మీ అధికార దాహం ఎటువంటిదో అర్థమవుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయి.. ప్రజాస్వామ్యం కుప్ప కూలింది.. అందుకే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని మాట్లాడడం మాట్లాడటం చూస్తే అధికారాన్ని కోల్పోయిన బాధలో సంయమనం కోల్పోయినట్లుగా తెలుస్తుందని వ్యాఖ్యానించారు.

### రాష్ట్రపతి పాలన అంటే ఏంటో తెలుసా?

ఢిల్లీ వెళతా,రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కలుస్తా.., రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధించాలని కోరతా అని మేకపోతు గాంభీర్యంతో మాట్లాడడం మీకు భారతదేశ రాజ్యాంగం పట్ల ఏ మాత్రం అవగాహన లేదని, ఆర్టికల్ 356గురించి మీకు తెలిసింది శూన్యమని రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమైంది. నెలరోజులకే చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు సరిగాలేవు, కేంద్ర పాలన కావాలని కోరే మీరు గత ఐదేళ్లు మీ పాలనలో శాంతిభద్రతలు ఏవిధంగా ఉండేవి? ప్రజాస్వామ్యాన్ని ఏ రకంగా మీరు కాపాడారు? రాజ్యాంగాన్ని ఏ విధంగా గౌరవించారు? అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం ఏరకంగా విచ్చలవిడిగా చెలరేగింది? అనే విషయాలపై ఆత్మపరిశీలన చేసుకోకుండా చంద్రబాబు పాలనలోని నలు సును బూతద్దంలో ఢిల్లీ పుర వీధుల్లో చూపిస్తానని తాపత్రయ పడడం మీ అధికార దాహానికి నిదర్శనం.

### తాడేపల్లికి ఆదాయం ఆగి చిర్రెత్తిందని అంటున్నారు

మీ పాలనలో కోడికత్తి, గులకరాయి డ్రామాలతో ప్రజల్లో నవ్వులపాలైన విషయం, హూ కిల్డ్ బాబాయ్ అనే ప్రశ్నలకు ప్రజలకు సమాధానం చెప్పలేని మీరు ఢిల్లీ వెళ్లి అక్కడ దీక్ష చేస్తానని ప్రకటించడం చూస్తే మీకు ఆత్మపరిశీలన చేసుకోవాలన్న ఆలోచన లేదని రాష్ట్ర ప్రజలకు అర్థమైందన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్ర చందనం మాఫియాల ద్వారా రోజూ తాడేపల్లికి వచ్చే ఆదాయం గత నెల రోజులుగా ఆగిపో యిందని మీరు చిర్రెత్తిపోతున్నట్లుగా రాష్ట్ర ప్రజలు బాహాటంగా మాట్లాడుతున్న విషయం మీదాకా రాకపోవడం కూడా శోచనీయమేనని వ్యాఖ్యానించారు.

### మీ పాలనలో జరిగిన నేరాల చిట్టా ఇదిగో...

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం మీ పాలనలో బీసీలు 300మంది, ఎస్సీలు 192 మంది, ఎస్టీలు 58 మంది, మైనార్టీలు 11మంది హత్యకు గురయ్యారు. 2027 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయి. మొత్తం 2558 మందిపై హత్యలు, నేరాలు జరిగాయి. వీటికి ఏం సమాధానం చెబుతావు అని ప్రశ్నించారు.

### ఈ హత్యలకు సమాధానం చెప్పి ఢిల్లీ వెళ్లండి

- మీరు అధికారంలో ఉండగా జరిగిన కొన్ని ఘటనలకు సంబంధించి జవాబు చెప్పి ఢిల్లీ పర్యటన గురించి ఆలోచించాలని కోరారు. పోలీసులు, వైసీపీ నేతల వేధింపులతో కర్నూలు జిల్లా నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు పరామర్శించలేదు?
- నరసరావుపేటలో మసీదు కట్టాలని అడిగినందుకు ఇబ్రహీంను వైసీపీ నేతలు దారుణంగా హత్య చేశారు. ఆయన కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు?
- చిత్తూరు జిల్లా పలమనేరులో 10వ తరగతి విద్యార్థిని మిస్బాను వైసీపీ నేత హింసించి ఆత్మహత్య చేసుకునేలా చేశాడు. బాలిక కుటుంబాన్ని ఎందుకు పరామర్శిం చలేదు?
- నెల్లూరు జిల్లా కోవూరులో పఠాన్ చాంద్‌బాషాను వైసీపీ వాళ్లు హత్య చేశారు. ఆయన కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు?
- తిరుపతిలో మీ సొంత పార్టీ ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ చనిపోతే ఎందుకు పరామర్శించలేదు? ఆయన దళితుడని చులకనా?



- తాడేపల్లిలో నీ ఇంటికి సమీపంలో దళిత యువతి సామూహిక అత్యాచారానికి గురైతే ప్రధాన నిందితుడిని ఎందుకు పట్టుకోలేదు? బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శిం చలేదు?
- మీ సొంత బాబాయ్‌ను క్రూరంగా చంపిన హంతకులను ఎందుకు కాపాడు తున్నారు?
- సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళ నాగమ్మపై వైసీపీ దుండగులు అత్యాచారం చేసి దారుణంగా చంపేస్తే ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన టీడీపీ దళిత నాయకులు ఎం.ఎస్.రాజు, వంగలపూడి అనిత, బీటెక్ రవిపై ఎందుకు అట్రాసిటీకేసులు పెట్టించావు? నాగమ్మ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించ లేదు?
- కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ పోలీసులు, వైసీపీ నేతల వేధింపులకు గురై చనిపోయాడు. ఆయన కుటుంబాన్ని ఎందుకు పరామ ర్శించలేదు?
- మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నడిరోడ్డుపై పీక కోసి దారుణంగా చంపారు. చంద్రయ్య కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు? పరామర్శించేందుకు వెళ్లిన చంద్రబాబు, టీడీపీ నేతలను ఎందుకు అడ్డుకున్నారు?
- పల్నాడు జిల్లా జంగమహేశ్వరపాడులో బీసీ టీడీపీ కార్యకర్త కంచర్ల జల్లయ్యను వైసీపీ కార్యకర్తలు చంపేశారు. జల్లయ్య కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు?
- నిరుద్యోగం, వేధింపులు, అక్రమ కేసులతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2000మంది యువత ఆత్మహత్యలు చేసుకుంటే వారిలో ఒక్క కుటుంబాన్ని అయినా ఎందుకు పరామర్శించలేదు?
- చిత్తూరు జిల్లా పుంగనూరులో కల్తీ మద్యం ధరలపై ప్రశ్నించిన వరప్రసాద్ శవమై తేలాడు. వరప్రసాద్ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు? ఆ కేసును ఎందుకు దర్యాప్తు చేయించలేదు?
- ఇసుక మాఫియాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్‌కు పోలీసు స్టేషన్‌లో శిరోముండనం చేయించారు. వరప్రసాద్‌ను ఎందుకు పరామర్శించలేదు? రాష్ట్రపతి స్పందించినా మీరు ఎందుకు స్పందించలేదు?
- మాచర్లలో పిన్నెల్లి ముఠా చేతిలో 8మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదు?

### ఆరుగురు కార్యకర్తల హత్యలకు సమాధానం చెప్పాలి

మీ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి వివాహేతర సంబంధం విషయం రాష్ట్రమంతా తెలిసి మీ పార్టీ ప్రతిష్ట మంటగలిసిన విషయమైనా మీకు తెలుసా? రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా విజయసాయి రాసలీలల గురించి చర్చించుకుంటున్న విషయమైనా మీకు తెలుసా? ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకు పరిమితం చేసి ఇంట్లో కూర్చో బెట్టినా చింత చచ్చినా పులుపు చావలేదన్నట్టు మా కార్యకర్తలు ఆరుగురిని పొట్టనబెట్టుకు న్నారు. దీనిపై మీరు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

### పగటి కలలు కనడం సబబేనా?

చంద్రబాబు సారథ్యంలో ప్రజాప్రభుత్వం కొలువు దీరి నెలరోజులే అయిందని, ఈ లోపే వక్రబుద్ధిని బహిర్గతం చేస్తూ భార్యాభర్తల గొడవలకు కూడా టీడీపీని బాధ్యులను చేస్తూ తప్పుడు సమాచారాన్ని వినుకొండ వేదికగా ప్రయత్నించడం క్షమార్హం కాదన్నారు. తొందరపడి ఓ కోయిల ముందే కూసింది అన్న చందంగా అధికారం పోయిన నెలరోజులకే ప్రజలను కించపరిచే రీతిలో ఢిల్లీ వెళతా, రాష్ట్రపతి పాలన కోరతా, చంద్రబాబును గద్దె దించుతా అనే పగటి కలలు కనడం మీకు సబబేనా అని ప్రశ్నించారు. ఒకసారి రాజ్యాంగాన్ని చదవాలనే ప్రయత్నం ఎందుకు చేయరు? మీకు నిజంగా సామాన్యుల సంక్షేమం, రక్షణపై చిత్తశుద్ధి ఉంటే పైన పేర్కొన్న బాధిత కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదో బహిరంగంగా తెలియజేసి ఢిల్లీ గురించి ఆలోచించాలని కోరారు. ఇకనుంచైనా చట్టాలను గౌరవిస్తూ కోర్టులకు క్రమం తప్పకుండా హాజరై మీపై ఉన్న కేసుల విచారణ త్వరితగతిన పూర్తవడానికి సహకరించాలని హితవుపలికారు.

---

# అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టేందుకే..



## - జగన్ ఢిల్లీ ధర్నాపై నాగబాబు ధ్వజం

అమరావతి: అసెంబ్లీ సమావేశాలకు డుమ్మా కొట్టేందుకే జగన్ ఢిల్లీ నాటకం ఆడుతున్నారని జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలన్న మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలను నాగబాబు తప్పుబట్టారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజావేదిక కూల్చినప్పుడే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాల్సి ఉండేదని, శాసనసభ సమావేశాలకు రాకుండా ఉండేందుకే నాటకాలు ఆడుతున్నారని నాగబాబు ఎద్దేవా చేశారు. రెండు రోజుల్లో ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాలకు రాకుండా ఎగ్గొట్టడానికే జగన్ ధర్నా పేరుతో ఢిల్లీ వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. వినుకొండలో రషీద్ హత్యపై జగన్ శవ రాజకీయాలు చేయటం ఆపాలని హితవు పలికారు. 2019 నుంచి 24 వరకు ఐదేళ్లపాటు వైఎస్సార్సీపీ పాలనలో ప్రజల్ని వేధించారన్నారు. హత్యలు, దాడులతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారన్నారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు నెలలు కాకముందే విమర్శలు చేస్తున్నారని నాగబాబు తప్పుబట్టారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంత దుర్మార్గ పాలన జగన్ హయాంలో జరిగిందని ఆరోపించారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య, డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసి రోడ్డుపై కొట్టిన ఘటన, పదో తరగతి విద్యార్థిని పెట్రోల్ పోసి కాల్చి చంపిన ఉదంతాలపై జగన్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం ద్వారా ప్రజల ఆస్తులు కాజేయాలని చూశారని కానీ జగన్ మరోసారి రాకుండా చేసి ప్రజలు తమని తాము కాపాడుకున్నారని వ్యాఖ్యానించారు.

# సీఎంఓ అధికారులకు శాఖల కేటాయింపు

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయంలోని నలుగురు అధి కారులు పర్యవేక్షించాల్సిన శాఖలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్రకు సీఎం కార్యాలయం, సాధారణ పరిపాలనశాఖ, హోమ్, ఆర్థిక, ఎక్సైజ్, రెవెన్యూ, దేవాదాయశాఖలు కేటాయించారు. ఏవీ రాజమౌళికి జలవనరులు, విద్యుత్, గనులు, వ్యవసాయం, సీఎంఆర్ఎఫ్, ఫిర్యాదులు తదితర శాఖల బాధ్యతలు అప్పగించారు.

ప్రద్యుమ్నకు రవాణా, పురపాలక, పంచాయతీరాజ్, ఆర్టీజీఎస్, అటవీ, పౌర సరఫరాల శాఖలు కేటాయించారు. కార్తికేయ మిశ్రాకు ఆర్థిక, ఐటీ, ఎన్ఆర్ఐ వ్యవహారాలు, సమాచార పౌరసంబంధాలు, పరిశ్రమలు, సీఎం ఢిల్లీ, విదేశీ పర్యటనల సమన్వయం తదితర విభాగాలు చూడనున్నారు.

# శ్రీరెడ్డిపై కేసు నమోదు

కర్నూలు: టాలీవుడ్ సినీ నటి, యూట్యూబర్ శ్రీరెడ్డిపై పోలీసు కేసు నమోదయింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. మంత్రు లు నారా లోకేష్, వంగలపూడి అనితల పై శ్రీరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆమె చేసిన ఈ విమర్శలను సీరియస్‌గా తీసుకున్న కర్నూలు టీడీపీ బీసీ సెల్ నాయకుడు రాజు యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కర్నూలు మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎన్టీఆర్ ఒక బ్రాండ్

◆ ఎంతో మంది నేతలుగా ఎదిగారంటే ఆయన చలవే ◆ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్: రాజకీయం, నాయకత్వంలో ఎన్టీఆర్ ఓ బ్రాండ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి నాయకులు ఉన్నారంటే ఆ రోజు ఎన్టీఆర్ ఇచ్చిన అవకాశాలే కారణమన్నారు. ఎన్టీఆర్ రాజకీయంగా ఎంతో మందికి అవకాశాలు ఇచ్చారు. ఎన్టీఆర్ తెచ్చిన సంకీర్ణ రాజకీయాలే నేడు దేశాన్ని ఏలుతున్నాయన్నారు. మాదాపూర్‌లో శనివారం నిర్వహించిన కమ్మగ్లోబల్ ఫెడరేషన్ మహాసభల్లో పాలొన్న రెవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమన్నారు. 'కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది... కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండించాలి... పది మందికి ఉపయోగపడాలి అనుకుంటారు. కమ్మవారు నేలను నమ్ముకుని కష్టపడి పనిచేస్తారు. ఎక్కడ సారవంతమైన నేల ఉంటే అక్కడ కమ్మవారు కనిపిస్తారు. కష్టపడటం... పదిమందికి సాయం చేయడం కమ్మవారి లక్షణం. నేను ఎక్కడ ఉన్నా... కమ్మవారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ లైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు చేర్చింది. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే ప్రణాళికలో కమ్మవారు భాగస్వాములు కావాలి. మీలో ఉన్న ప్రతిభని అన్ని రకాలుగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మాకు భేషజాలు లేవు.. మేం కులాన్ని అభిమానిస్తాం.. ఇతర కులాలను గౌరవిస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎవరిపై వివక్ష ఉండదు.. అది మా ప్రభుత్వ విధానం కాదు. వివాదంలో ఉన్న 5ఎకరాల కమ్మ సంఘం భూ సమస్యను పరిష్కరిస్తాం. భూసమస్యను పరిష్కరించడంతో పాటు సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పదిమందికి సాయం చేసే కమ్మవారి సహజ గుణాన్ని వీడొద్దని రేవంత్ సూచించారు.

### నిరసన తెలిపే హక్కు లేదంటే ఎలా?

పన్నులు కట్టే ప్రాంతంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉంటుందని, నిరసనలను అణచివేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో గత ఏడాది డిసెంబర్ 3న చూశామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ఏడాది ఏపీలో చంద్రబాబును అరెస్ట్ చేసిన సమయంలో హైదరాబాద్‌లో నిరసనలు వద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ స్పందించారు.

అమెరికాలో తెలంగాణ కోసం నిరసనలు తెలుపవచ్చునని... కానీ ఏపీలోని అక్రమ అరెస్టులపై మాత్రం హైదరాబాద్‌లో నిరసన తెలపనీయలేదని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. నిరసన ప్రాథమిక హక్కు... కానీ ఏపీలో అక్రమ అరెస్టులపై తెలంగాణలో నిరసనలు తెలపాలనుకుంటే అడ్డుకున్నారని...ఇదేవారి పతనానికి దారి తీసిందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన ఒక పద్ధతి అన్నారు.



ఢిల్లీలో ఇప్పుడు నాయకత్వ లోపం కనిపిస్తోంది. వెంకయ్య నాయుడు, జైపాల్‌రెడ్డి, పీవీ లాంటి తెలుగు వారు లేరు. కులమతాలకు అతీతంగా ఢిల్లీలో మన తెలుగు వారు రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. మా ప్రభుత్వం నుంచి మీకు సంపూర్ణ సహకారం ఉంటుందని రేవంత్‌రెడ్డి అన్నారు.

# క్షేత్రస్థాయిలోనే ఉండండి

- అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకోండి
- అధికారులకు మంత్రి నిమ్మల ఆదేశం



అమరావతి: వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పనిచేస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శనివారం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గాని జరగకూడదన్నారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసుకోవాలని ఆదేశించారు. బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, గ్యాస్ తదితర సామాగ్రిని రెవెన్యూ అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో తుఫాన్ రక్షిత భవనాలను సిద్ధం చేసుకుని అవసరమైన బోట్లను సిద్ధం చేస్తున్నామన్నారు. పాము కాటు,విష జ్వరాలు, డయేరియా వంటి వాటితో పాటు అన్ని రకాల మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

పడవలు, వలలు ఇతర పనిముట్లు భద్రపరుచుకోవడంతో పాటు మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా మత్స్య శాఖను అప్రమత్తం చేశామన్నారు.ముంపు ప్రాంతాల్లో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను,దీర్ఘవ్యాధిగ్రస్తులను గుర్తించి దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏటి గట్ల పటిష్టతకు ఇసుక బస్తాలు, సర్వే బాదులు సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

## విద్యుత్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

- అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి భారీ నుంచి అతి భారీ వర్ష సూచన వెలువడడం, ఇప్పటికే చాలాచోట్ల భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం ఏపీఈపీడీసీఎల్ అధికారులతో అమరావతి నుంచి వర్చువల్‌గా సమీక్ష చేపట్టారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల అధికారులతో మాట్లాడిన మంత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా, ఇతర సమస్యల పరిష్కారానికి సమాయత్తం కావాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షాలు, వరదలతో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, వృక్షాలు నేలకొరిగిన చోట సహాయ చర్యలు ప్రారంభించాలని నిర్దేశించారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.

# భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

◆ విశాఖ కమిషనర్‌గా సంపత్‌కుమార్
◆ విజయవాడ కమిషనర్‌గా ధ్యానచంద్ర

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఒకేసారి 62 మంది ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో బదిలీలు జరగడం ఇదే తొలిసారి. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు, జాయింట్ కలెక్టర్లు, కార్పొరేషన్ కమిషనర్లు బదిలీ అయ్యారు.

### కొత్త పోస్టింగ్‌లు:

సీహెచ్ శ్రీదత్: మైనార్టీ సంక్షేమశాఖ కమిషనర్ (మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అదనపు బాధ్యతలు), ఎం.వి. శేషగిరి: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, రేఖారాణి: హ్యాండ్లూమ్స్, టెక్స్ టైల్స్ శాఖ కమిషనర్, మల్లికార్జున: బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ (బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కమిషనర్ అదనపు బాధ్యతలు), చేవూరి హరికిరణ్: ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్, ప్రసన్న వెంకటేశ్: సాంఘిక, సంక్షేమశాఖ కార్యదర్శి, శ్రీకేష్ బాలాజీరావు: భూ సర్వే, సెటిల్మెంట్లు డైరెక్టర్, గిరీశ్ షా: పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ, నారపురెడ్డి మౌర్య: తిరుపతి మున్సిపల్ కమిషనర్, దినేష్ కుమార్: గుంటూరు మున్సిపల్ కమిషనర్, ఎం.వేణుగోపాల్‌రెడ్డి: మహిళ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్, నిషాంత్ కుమార్: ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్, సూరజ్ ధనుంజయ్: పల్నాడు జేసీ, జి.సి. కిషోర్ కుమార్: క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్ మిషన్ ఎండీ, రామసుందర్‌రెడ్డి: ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్, కీర్తి చేకూరి: ట్రాన్స్ కో జాయింట్ ఎండీ, విజయ సునీత: వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, సంపత్ కుమార్: విశాఖ మున్సిపల్ కమిషనర్, ధ్యానచంద్ర: విజయవాడ మున్సిపల్ కమిషనర్, కేతన్ గార్గ్: రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్, అమిలినేని భార్గవతేజ: గుంటూరు జిల్లా జేసీ, హిమాన్షు కోష్లి: తూర్పుగోదావరి జేసీ, నిశాంతి : కోనసీమ జిల్లా జేసీ, గోవిందరావు : కాకినాడ జిల్లా జేసీ, ఎస్. తేజ్ భరత్ : కడప మున్సిపల్ కమిషనర్, లక్ష్మీశా: మెడికల్ సర్వీసెస్ ఎండీ, వీరపాండ్యన్: సెర్ప్ సీఈవో, మంజీర్ జిలాని: మార్క్‌ఫెడ్ ఎండీ, కృతికా శుక్లా: ఇంటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, రవి సుభాష్: ఏపీసీపీడీసీఎల్ సీఎండీ, రాజాబాబు: గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ, కె శ్రీనివాసులు: హార్టికల్చర్ ఎండీ, లావణ్య వేణి: సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్, అభిషిక్త్ కిషోర్: ఏపీఐఐసీ ఎండీ , ఎ. సిరి: సెకండరీ హెల్త్ డైరెక్టర్, గుమ్మల గణేష్‌కుమార్: స్కిల్ డవలప్‌మెంట్ ఎండీ.

## పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ...

- ప్రకాశం బ్యారేజికి పోటెత్తుతున్న వరద

విజయవాడ: వాయుగుండం ప్రభావంతో కర్ణాటకలో కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో కృష్ణమ్మ వరద ఉధృతి పెరిగి పరవళ్లు తొక్కుతోంది. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి నీరు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 1.08 లక్షల క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల జలాశయానికి 83 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం డ్యామ్ వద్ద 81,160 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద కూడా వరద నీరు పోటెత్తుతోంది. ఇన్ ఫ్లో 7,519 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 5,840 క్యూసెక్కులుగా ఉంది. వరద నీరు పెరుగుతుండడంతో ప్రకాశం బ్యారేజిలో 8 గేట్లు ఎత్తి, నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.





## అప్రమత్తంగా ఉండాలి

- అధికారులతో సమీక్షలో మంత్రి అనిత

విశాఖపట్నం, జూలై 20: ఏపీలో కురుస్తున్న భారీ వర్షాలపై విపత్తుల నిర్వాహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం అధికారులను అప్రమత్తం చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి జిల్లాల కలెక్టర్లతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఆయా జిల్లాలో వర్షాల ప్రభావం, తాజా పరిస్థితిపై ఆరా తీశారు. అల్లూరి జిల్లాలో ఏడు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు వరద ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ బలగాలు రంగంలోకి దిగాయి. ఆహారం, వైద్య సదుపాయాలు, మౌలిక వసతులపై దృష్టి పెట్టాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. చింతూరు ఏజెన్సీలో వరద సహాయక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు, రోగులను సమీప పీహెచ్‌లకు తరలించాలన్నారు. వర్షాలు, వరదలపై ఎప్పటికప్పుడు అధికారులతో మంత్రి అనిత సమీక్ష నిర్వహిస్తున్నారు.

## మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



పొన్నూరు (చైతన్యరథం): ఇటీవల కురిసిన వానలకు నియోజకవర్గంలోని పెదకాకాని మండలం ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను శనివారం నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రభుత్వ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో పంట కాలువలు పూడిక తీయకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట కాలువల పూడికల పనులు చేజిక్కించుకున్న వైసీపీ నాయకులు నామమాత్రంగా పూడిక తీసి బిల్లులు దండుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఇదే పరిస్థితి నెలకొందని, వైసీపీ నాయకులు పూడిక పనులు పూర్తిస్థాయిలో చేయకపోవడంతో గతేడాది వర్షాల సమయంలో చేతికి వచ్చిన పంటలు నీటి మునిగి రైతుల నష్టపోయినట్లు ఆయన గుర్తు చేశారు. త్వరలో పంట కాలువల పూడికలు తీసి రైతుల నష్టపోకుండా చూస్తామని, నష్టపోయిన ప్రతి రైతుకు సబ్సిడీ ద్వారా విత్తనాలను అందేటట్లు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పు చూసైనా వైసీపీ నాయకుల్లో మార్పు రాకపోవడం శోచనీయం

- విజయనగరం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున



విజయనగరం (చైతన్యరథం): గత అయిదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విధ్వంసాలు, అరాచకాలతో పాటు పోలీసులను అడ్డపెట్టుకుని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ... ఆటవిక పాలన సాగించింది అని పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శించారు. రాష్ట్రంలో ఎంతోమంది దళితులు, ముస్లింలు, బలహీన వర్గాల వారిపై దాడులు, హత్యలు జరిగినా కనీసం ప్రశ్నించలేని జగన్... ఈరోజు ప్రజాస్వామ్య పద్దతిలో పాలన సాగిస్తున్న తెలుగుదేశం పాలనపై ఆరోపణలు చేయడం దారుణమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి పోలవరం, అమరావతి, భోగాపురం ఎయిర్పోర్ట్, వివిధ కంపెనీలను రాష్ట్రానికి రప్పించి పెట్టుబడులు పెట్టించే ప్రయత్నాలు, కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుళున్నారని అన్నారు. ఎన్డీయే పరిపాలనలో రాష్ట్రాభివృద్ధి జరిగితే వైసీపీ లాంటి విధ్వంసకర పార్టీకి మనుగడ ఉండదనే భయంతో వైసీపీ నాయకులు ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన ఇద్దరు వైసీపీ కార్యకర్తల గొడవను టీడీపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తన సొంత చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని అత్యంత దారుణంగా గొడ్డలితో నరికి హత్య చేస్తే జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికి కనీసం తన చెల్లికి న్యాయం చేయలేనోడు... కనీసం పట్టించుకోని వాడు ఈ రోజు శవరాజకీయాలు చేయడానికి వినుకొండలో పర్యటించారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో చేసిన అరాచక, అప్రజాస్వామిక చర్యలకు ప్రజలు మొన్నటి ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. వినుకొండ ఘటనకు టీడీపీకి ఎటువంటి సంబంధం లేదని, దాడికి పాల్పడిన వ్యక్తిని శిక్షించి తీరుతామని నాగార్జున వెల్లడించారు.

# యువతకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- రామచంద్రపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో జాబ్ మేళా
- పెద్దఎత్తున పాల్గొన్న నిరుద్యోగులు




రామచంద్రపురం (చైతన్యరథం) : నిరుద్యోగులకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించడమే తన లక్ష్యమని, ఎన్నికల హామీల్లో భాగంగా వచ్చే ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం రామచంద్రపురం పట్టణంలోని వీఎస్ఎం కళాశాల నందు మెగా జాబ్ మెళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఆర్డీవో సుధాసాగర్, వికాస ప్రోగ్రాం డైరెక్టర్ లచ్చారావు, మేనేజర్ శర్మ తదితరులతో పాటు వివిధ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగిత శాతం భారీగా పెరిగిందని, యువత ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు గత ప్రభుత్వం కల్పించిందని మండిపడ్డారు. భవిష్యత్తులో రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగులు లేకుండా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. తన శాఖ పరిధిలో ఉన్న అన్ని పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడంతో నియోజకవర్గంలోని నిరుద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించి త్వరలోనే వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హత్యల వెనుక జగన్‌రెడ్డి గ్యాంగ్

- బాబాయ్‌నే లేపించాదు..కార్యకర్తలను చంపించడం లెక్క కాదు
- వైసీపీ కార్యకర్తల్లారా జాగ్రత్త.. కాంగ్రెస్‌లో చేరి బతికిపోండి
- హత్యలు చేయించేది ఆయనే..ఓదార్చేది కూడా ఆయనే
- సానుభూతి కోసం టీడీపీపై దుష్ప్రచారం సిగ్గుమాలిన చర్య
- వినుకొండ హత్య వెనుక వైసీపీ నేతలను అరెస్టు చేయాలి
- తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు



తిరుపతి(చైతన్యరథం): రాష్ట్రంలో హత్యల వెనకాల జగన్‌రెడ్డి గ్యాంగ్ ఉందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివా రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం లేకపోతే జీవించలేని పరిస్థితిలో రాష్ట్రంలో అశాంతిని రేకెత్తించాలని చూస్తున్నారని, వైసీపీ నాయకులు హత్యలు చేసుకుంటే కూటమికి అంటగట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా సిగ్గు శరం లేకుండా రాష్ట్రపతి పాలన పెట్టాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో 1381 మందిని హత్యలు చేయించిందని, అప్పుడు ఎందుకు రాష్ట్రపతి పాలన అడగలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని చెప్పడం హాస్యాస్పదమని, జగన్ హయాంలో సామాన్య ప్రజలు రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రశ్నించిన ప్రజలపైన వేల కేసులు పెట్టించారని ధ్వజమెత్తారు.

**చావు ఇంటికి వెళుతూ శవ రాజకీయాలా?**

విధ్వంసం సృష్టించేది జగన్...మళ్లీ ఓదార్చేది ఆయనేనని, అలాంటి నీచపు రాజకీయ నాయకుడిని చరిత్రలో చూడబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం సొంత బాబాయిని చంపేసి ప్రెస్‌మీట్ పెట్టి తప్పుడు ప్రచారం చేశారని, ఇప్పుడు కార్యకర్తలను హత్య చేయించి పరామర్శించడానికి వెళ్లినట్టు వెళ్లి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారన్నారు. పల్నాడు ఘటనలో హంతకుడు... హతుడు ఇద్దరూ వైసీపీకి చెందిన వారేనని, వైసీపీ ఉపాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పి.ఎస్.ఖాన్‌తో నిందితుడు జిలాని తిరిగాడని, అతను వైసీపీ కార్యకర్త అనేదానికి ఎన్నో ఆధారాలు ఉన్నాయన్నారు. హత్య వెనుక ఉన్న వైసీపీ ముఖ్య నేతలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చచ్చిపోయిన వ్యక్తిని పరామర్శించడానికి వెళుతూ నవ్వుతూ అభివాదం చేయడం సిగ్గుగా అనిపించలేదా? చావు ఇంటికి వెళుతూ కూడా శవ రాజకీయాలు చేస్తావా? ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తానని చెప్పడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.

**వైసీపీ గంజాయి బ్యాచ్‌తోనే రాష్ట్రంలో నేరాలు**

గంజాయిని వైసీపీ నేతలు ప్రతి ఇంటికి నిత్యావసర సరుకుల్లా సరఫరా చేయించడం వల్లే యువత పక్కదారి పట్టి నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. గంజాయి బ్యాచ్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టడం తథ్యమని హెచ్చరించారు. చంద్రబాబు పాలనలో పరిశ్రమలు రావడం మొదలయ్యాయని, యువతకు ఉపాధి కల్పించాలని నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాలని జగన్ కంకణం కట్టుకున్నాడని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డికి అంతిమ ఘడియలు మొదల య్యాయని, నోరు అదుపులో పెట్టుకోకపోతే శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీ వీడి కాంగ్రెస్‌లోకి వెళ్లడం మంచిదని..లేదంటే మిమ్మల్ని చంపేసి కూటమిపై నెట్టేస్తారని, అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగించడానికి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షుడు కృష్ణయాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఆర్.పి.శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసుదేవ్, నియోజకవర్గ అధ్యక్షుడు కరణం సందీప్, రఫీ, రంజిత్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో 100 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- శిక్షణ పొందిన “59”వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ
- నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు



మంగళగిరి (చైతన్యరథం): మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 100 మహిళలకు శనివారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు అందజేశారు. 59వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 100 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నారా లోకేష్ స్త్రీ శక్తి ద్వారా నియోజకవర్గ మహిళల జీవనోపాధికి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఎక్కడా లేని విధంగా గత నాలుగు సంవత్సరాల క్రితం మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ సహకారంతో చేపట్టిన ఉచిత కుట్టు శిక్షణ, మిషన్ల పంపిణీ ఎంతో సక్సెస్ ఫుల్ గా నడుస్తోందన్నారు. నియోజకవర్గ ప్రజల ఎన్నో రకాల సమస్యలను నారా లోకేష్ ప్రజాదర్బార్ ద్వారా పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ, నియోజకవర్గ అంగన్వాడీ కార్యదర్శి దివి లక్ష్మి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఉడతా లావణ్య తదితర మహిళ నాయకులు పాల్గొన్నారు.

# మినగల్లు, ఇందుకూరు పేట హై స్కూల్స్ లో విద్యాకిట్ల పంపిణీ

- ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత రాకుండా కృషి
- బోధనలో కార్పోరేట్ స్కూల్స్ తో పోటీ పడండి
- విద్యార్థులను బావి పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత మాత్రం గురువులదే
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు (చైతన్యరథం):** డ్రాప్ అవుట్స్ నివారించడంలో అధికారులతో పాటు స్థానిక నాయకులు చొరవ తీసుకుంటేనే సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం మండలం మినగల్లు, ఇందుకూరు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాకిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మినగల్లు ఏ ఆర్ ఆర్ హైస్కూల్ మరియు ఇందుకూరుపేట గునుపాటి రుక్మిణమ్మ, సుబ్బారెడ్డి హైస్కూళ్లలో విద్యార్థినీ విద్యార్థులకు విద్యా కిట్లు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఆలనా పాలన మాత్రమే తల్లి తండ్రులు చేయగలరని వారిని పిల్లలను బావి పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత మాత్రం గురువులదే నన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చదువుతో పాటు వారికి నైతిక విలువలను కూడా బోధించాలని కోరారు.

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తన తొలి సంతకం మెగా డీఎస్సీ మీద పెట్టిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఇకపై ఉపాధ్యాయుల కొరత ఉండదని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులతో కళ కళలాడాలని ఆకాంక్షించారు. కార్పోరేట్ పాఠశాలలతో పోటీ పడేలా అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ స్కూళ్ళలో నైపుణ్యం గల ఉపాధ్యాయులతో పాటు అత్యుత్తమ బోధనా వసతులు న్నాయని తల్లి తండ్రులకు సూచించారు.

అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థినీ విద్యార్థులతో కలిసి స్కూళ్ళలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన మహిళల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలలోనికి వెళ్ళడం కాదు ఎన్నికల అనంతరం కూడా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని స్థానిక నాయకులకు హితవు పలికారు.

మినగల్లు గ్రామంలో జరిగిన కిట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రామారావు, సర్పంచ్ పూజిత, బుచ్చి అర్బన్ రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు శేషయ్య, హరికృష్ణ, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం యాదవ్, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, శ్రీనివాసులు స్థానిక టీడీపీ నాయకులు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇందుకూరుపేట గునుపాటి రుక్మిణమ్మ, సుబ్బారెడ్డి హైస్కూల్ లో జరిగిన విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమంలో డిఇఓ రామారావు, ఎంఇఓ నాయక్ లతో పాటు టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు వీరేంద్ర చౌదరి,టిడిపి మండల నాయకులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, చెంచుకిశోర్ యాదవ్, మునగాల రంగారావు, రామచంద్రయ్య, పవన్, ఇంతియాజ్,మధు, రాం ప్రసాద్, జనసేన నాయకులు జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



వరద తీవ్రతకు భారీగా దెబ్బతిన్న ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు గ్రామాల్లో శనివారం ఉదయం వరద పరిస్థితిని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు.పార్థ సారథి, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

# అన్నార్థుల ఆకలి తీర్చేలా...అన్నా క్యాంటీన్లు

- పంద్రాగస్టు నుంచి అన్న క్యాంటీన్ - రూ.5కే భోజనం
- పేద ప్రజలకు కడుపునిండా భోజనం అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు అభిమతం
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ (చైతన్యరథం):** రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను ఆగస్టు 15 తేదీన ప్రారంభిస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వెల్లడించారు. 2.25 లక్షల మంది అన్నార్థుల ఆకలి తీర్చేలా వీటిని మొదలు పెడుతున్నామన్నారు. మొత్తం 203 క్యాంటీన్లను ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. శనివారం ఉదయం నందిగామ పట్టణంలోని స్థానిక రైతు బజార్ వద్ద గతంలో నిర్మించిన అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించి దాని నిర్వహణకు కేటాయించిన తొమ్మిది లక్షల రూపాయల నిధులకుగాను పనుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణ పార్టీ నేతలతో కలసి కొబ్బరికాయకొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గత వైసీపీ హయాంలో ఈ క్యాంటీన్ అన్నింటినీ గోదాములు, సచివాలయాలుగా, బ్లీచింగ్ నిల్వ కేంద్రాలుగా వాడుకున్నారని విమర్శించారు.

గతంలో అక్షయపాత్ర ఫౌండేషన్ రుచికరమైన భోజనం అందించిందని గుర్తు చేశారు. గతంలో మాదిరిగా అదే 5 రూపాయలకు మంచి భోజనం, టిఫిన్లు అందిస్తామని స్పష్టం చేశారు. పేద ప్రజలకు కడుపునిండా భోజనం అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిమతమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# రైతుల్ని అన్ని విధాలా ఆదుకుంటాం

- రైతులకు అండగా నిలవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట (చైతన్యరథం):** భారీ వర్షాలతో నష్టాల పాలైన రైతుల్ని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు హామీ ఇచ్చారు. శనివారం ఆలమూరు మండలం పెనికేరు, మోదుకూరు, గుమ్మిలేరు, ఆల మూరు గ్రామాల్లో ముంపునకు గురైన పంట పొలాలను ఆయన పరిశీలించారు. మోకాలి లోతులో నీరు నిలిచిపోయిన పంట పొలాలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో మాట్లాడి వారి కష్టనష్టాలను తెలుసుకొని భరోసా అందించారు.

ముంపు నీరు పంట పొలాల నుంచి బయటకు వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన నష్టాన్ని వచ్చే శాసనసభ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడుల దృష్టికి తీసుకుని వెళ్తానని ఆయన అన్నారు. వర్షాల వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది గనుక ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాచిన నీటిని తాగడం, పరిశుభ్రత పాటించడం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సంగాల చెరువుకు నీరు తీసుకొస్తాం

- ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ హామీ
- రావులచెరువు నుంచి నీరు తీసుకొచ్చే అంశంపై పరిశీలన
- వందలాది మంది రైతులకు ఉపయోగం చేకూరే అవకాశం

**ధర్మవరం (చైతన్యరథం):** బత్తలపల్లి మండలంలోని సంగాల చెరువుకు నీరు తీసుకొస్తామని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆయన సంగాల చెరువు పరిశీలనతో పాటు యర్రగుంట పల్లి ప్రాంతాల్లో పర్యటించారు. గ్రామాల్లో రైతులనడిగి నీటి సమస్య గురించి ఆరా తీశారు. చెరువుకు నీరు వచ్చే మార్గం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని.. పంటలు సరిగా సాగు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ సంగాల గ్రామంలో చెరువుకు నీరు కావాలని రైతులు ఎప్పటి నుంచో అడుగుతున్నారని.. కచ్చితంగా ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. రావులచెరువు నుంచి యర్రగుంటపల్లి మీదుగా సంగాలకు నీరు తీసుకొస్తామన్నారు. త్వరలోనే దీనిపై మంత్రి సత్యకుమార్ తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రామంలోని రైతుల ఇబ్బందులు తీరుస్తామన్నారు. దీని ద్వారా చెరువు ఆయకట్టుతో పాటు బోరు బావులు కూడా రీఛార్జి అవుతాయని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.

